CELEBRATING 11TH YEAR ANNIVERSARY

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 41 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా మంగళవారం 23 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 41 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAVALI, NELLORE DIST, TUE 23 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## నేడు సీఎం చంద్రబాబు 'క్వాంటం టాక్'...

### 50 వేల మంది టెక్ విద్యార్థులను ఉద్దేశించి కీలక ప్రసంగం

- నేడు టెక్ విద్యార్థులతో మాట్లాడనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- క్వాంటం ప్రోగ్రామ్‌కు 50 వేల మందికి పైగా రిజిస్ట్రేషన్లు
- నమోదు చేసుకున్నవారిలో 51 శాతం మంది అమ్మాయిలే!
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఐబీఎం, టీసీఎస్‌లో ఇంటర్న్‌షిప్
- అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం



పెన్ పవర్ డెస్క్:క్వాంటం టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా 'క్వాంటం టాక్' పేరిట ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు (డిసెంబరు 23) ఉదయం 9:30 గంటలకు టెక్ విద్యార్థులను ఉద్దేశించి డిజిటల్ మాధ్యమం ద్వారా ప్రసంగించనున్నారు. క్వాంటం ఐటీ కంపెనీలైన క్యూబిట్, వైసర్‌లతో కలిసి ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఈ క్వాంటం ప్రోగ్రామ్ కోసం కేవలం 10 రోజుల వ్యవధిలోనే రాష్ట్రవ్యాప్తంగా 50 వేల మందికి పైగా టెక్ విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరిలో 51 శాతం మంది మహిళా విద్యార్థులే ఉండటం విశేషం. అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దడంతో పాటు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన మానవ వనరులను సిద్ధం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. తన ప్రసంగంలో సీఎం చంద్రబాబు ఏపీలో క్వాంటం టెక్నాలజీ అభివృద్ధికి సంబంధించిన దీర్ఘకాలిక రోడ్‌మ్యాప్‌ను వివరించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 3 వేల మందికి ఉన్నత స్థాయి శిక్షణ ఇవ్వనున్నారు. వీరి నుంచి ఎంపిక చేసిన 100 మంది విద్యార్థులకు ఐబీఎం, టీసీఎస్ వంటి ప్రముఖ కంపెనీలతో పాటు కేంద్ర ప్రభుత్వ సంస్థలైన సీఎస్ఐఆర్, సీడాక్, నేషనల్ క్వాంటం మిషన్‌లలో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తారు. నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా, రాబోయే మూడేళ్లలో ఏపీ నుంచి లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యదర్శి అభయ్ కరాండికర్, ఐఐటీ చెన్నై డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి, వైసర్ డైరెక్టర్ ప్రాచీ వఖారియా వంటి ప్రముఖులు పాల్గొననున్నారు.

## సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

- నేషనల్ హెరాల్డ్ కేసులో హైకోర్టు నోటీసులు
- ఈడీ ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరణ
- ట్రయల్ కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసిన ఈడీ

వివరాలు 2లో..



## కర్ణాటకలో సీఎం మార్పును డిసైడ్ చేసేది ఆయనే



- కర్ణాటక నాయకత్వ మార్పుపై రాహుల్ గాంధీదే తుది నిర్ణయమని చెప్పిన సిద్ధరామయ్య
- అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని స్పష్టీకరణ
- సీఎం మార్పుపై పదేపదే ప్రశ్నిస్తున్న మీడియాపై అసహనం వ్యక్తం చేసిన సీఎం
- డీకే శివకుమార్‌తో రాజన్న భేటీని సమర్థించిన ముఖ్యమంత్రి

వివరాలు 2లో..

## ట్రావెల్ వ్లాగర్ స్వాతి రోజాను అభినందించిన పవన్ కల్యాణ్...

- డిప్యూటీ సీఎం పవన్‌ను కలిసిన జెన్ జెడ్ వ్లాగర్ స్వాతి రోజా
- ఆధ్యాత్మిక యాత్ర చేస్తున్న స్వాతికి పవన్ అభినందనలు
- శ్రీశైలంలో ఇబ్బందుల నేపథ్యంలో ప్రత్యేక దర్శనాల ఏర్పాటు
- పవన్ చూపిన చొరవకు కృతజ్ఞతలు తెలిపిన యువ యాత్రికురాలు



పెన్ పవర్ డెస్క్:దేశవ్యాప్తంగా ఒంటరిగా బైక్‌పై ఆధ్యాత్మిక యాత్ర చేస్తున్న జెన్ జెడ్ ట్రావెల్ వ్లాగర్ స్వాతి రోజాను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. సోమవారం మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె పవన్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమ య్యారు. స్వాతి చేస్తున్న

వివరాలు 2లో..

## నంది అవార్డులపై కీలక ప్రకటన చేసిన మంత్రి కందుల దుర్గేశ్

- ఉగాది నాటికి నంది అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్న కందుల దుర్గేశ్
- సినీ ప్రముఖులతో త్వరలోనే సమావేశం నిర్వహిస్తామని వెల్లడి
- ఏపీలో షూటింగులు చేసుకునే సినిమాలకు ప్రోత్సాహకాలు ఇస్తామన్న మంత్రి




వివరాలు 2లో..

## ఉద్యోగాలు మా బాధ్యత కాదు... చేతులెత్తేసిన పాక్ ప్రభుత్వం!

- ఉద్యోగాల కల్పన ప్రభుత్వ బాధ్యత కాదు
- ఆ బాధ్యత ప్రైవేటు రంగందేనన్న పాక్ ఆర్థిక మంత్రి
- దేశంలో 80 లక్షల మందికి పైగా నిరుద్యోగులు
- ప్రభుత్వ వైఫల్యాలతో కుప్పకూలుతున్న పరిశ్రమలు
- పెట్టుబడులు లేక పారిశ్రామిక రంగం తీవ్ర సంక్షోభం

పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్‌లో తీవ్ర ఆర్థిక సంక్షోభం, పెరుగుతున్న నిరుద్యో గంపై ఆ దేశ ప్రభుత్వం కీలక వ్యాఖ్యలు చేసింది. ఉద్యో గాల కల్పన ప్రభుత్వ

వివరాలు 2లో..



## మాస్కోలో కారు బాంబు దాడి.. రష్యాకు చెందిన కీలక జనరల్ మృతి

- బాంబు దాడిలో మృతి చెందిన ఆపరేషనల్ అడిషనల్ ట్రైనింగ్ డైరెక్టర్ అధిపతి
- ఆయన కారు కింద అమర్చిన పరికరం పేలడంతో మృతి
- ఈ దాడి వెనుక ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ హస్తం ఉన్నట్లు అనుమానాలు

పెన్ పవర్ డెస్క్:మాస్కోలో జరిగిన కారు బాంబు దాడిలో కీలక రష్యా సైనిక జనరల్ ఒకరు మృతి

వివరాలు 2లో..



## అమరావతిలో కల్చరల్ సెంటర్... సీఆర్డీఏ సమావేశంలో కీలక నిర్ణయం

- అమరావతిలో కల్చరల్ సెంటర్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆదేశం
- జోన్-8 ఎల్పీఎస్ లేఅవుట్ అభివృద్ధికి రూ.1358 కోట్ల కేటాయింపు
- క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణం గడువులోగా పూర్తి చేయాలని సూచన
- వివిధ అభివృద్ధి పనులకు 56వ సీఆర్డీఏ సమావేశంలో ఆమోదం
- రాజధాని రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం



పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతిలో రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఒక ఆధునిక కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. దీని కోసం వెంటనే అనువైన భూమిని గుర్తించాలని సూచించారు. నేడు సచివాలయంలో జరిగిన 56వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి, పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా రాజధాని అభివృద్ధి పనులపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణకు అమరావతిలో ఒక వేదిక ఉండాలి. రాష్ట్ర సంస్కృతికి అద్దంపట్టేలా కల్చరల్ సెంటర్ నిర్మాణం చేపట్టాలి. నిర్దేశిత గడువులోగా క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలి. భూములిచ్చిన రైతులకు కేటాయించిన ప్లాట్ల వద్ద పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. వారి సమస్యలను ఏమాత్రం జాప్యం చేయకుండా పరిష్కరించాలి," అని స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలోని అటవీ ప్రాంతాలను అభివృద్ధి

వివరాలు 2లో..

## ఏపీలో అధికార పార్టీలకు కార్పొరేట్ అండ

### టీడీపీకి రూ.83 కోట్లు, జనసేనకు రూ.25 కోట్లు

- టీడీపీ, జనసేన పార్టీలకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారీగా విరాళాలు
- ఫార్మా, సోలార్, రియల్ ఎస్టేట్ రంగాల నుంచి పెద్ద మొత్తంలో విరాళాలు
- టీడీపీకి ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ నుంచి రూ.40 కోట్ల భారీ విరాళం
- రాజకీయ పార్టీలకు ప్రధాన మార్గంగా మారిన ఎలక్టోరల్ ట్రస్టులు
- జనసేనకు వ్యక్తుల నుంచి అధికంగా నిధులు, ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి శూన్యం

వివరాలు 2లో..





## ఛత్తీస్ గఢ్ సరిహద్దులో మావోయిస్టుల భారీ డంప్ ధ్వంసం

- మీనాగట్ట అడవుల్లో ఆయుధ తయారీ కేంద్రం
- ధ్వంసం చేసిన భద్రతా దళాలు
- భారీ ఎత్తున పేలుడు పదార్థాలు స్వాధీనం

పెన్ పవర్ డెస్క్:ఒడిశా-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టులు దాచిపెట్టిన భారీ ఆయుధ సామగ్రిని భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టుల కదలికలపై అందిన పక్కా సమాచారంతో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టిన జవాన్లు, మీనాగట్ట అడవుల్లో భూమిలో పాతిపెట్టిన పేలుడు పదార్థాలను మరియు ఆయుధాలను వెలికితీశారు. సరిహద్దు జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు

వివరాలు 2లో..

## మేక తలలు నరికి, రక్తాభిషేకాలు చేయిస్తున్నారు

- చిన్నపిల్లలతో రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు పెట్టిస్తున్నారన్న అనిత
- నేర ప్రవృత్తిని పెంపొందిస్తున్నారని మండిపాటు
- వచ్చే ఎన్నికల్లో కూడా వైసీపీకి ప్రజలు బుద్ధి చెబుతారని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:వైసీపీపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత మరో సారి విమర్శలు గుప్పించారు. వైసీపీ బాధ్యతా రహితమైన ప్రతిపక్షంగా తయారైందని మండిపడ్డారు. చిన్నపిల్లలతో

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# గళం విప్పేదెన్నడు...? గ్రౌండ్ లెవెల్లో బలోపేతం అయ్యేదెప్పుడు?

జనసేన అధినేత పవన్ కల్యాణ్ చరిష్మాకు తిరుగులేదు. ఆయనకు లక్షలాది మంది అభిమానులున్నారు. అదే ఆయన బలం.. బలగం. ఇక సామాజికవర్గం పరంగా కూడా ఆంధ్రప్రదేశ్ లో శాసించే స్థాయిలో ఉండటం పవన్ కల్యాణ్ కు కలిసి వచ్చే అంశం. అయినా పవన్ కల్యాణ్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా, పార్టీని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించే దిశగా ప్రయత్నాలు మాత్రం చేయడం లేదన్నది వాస్తవం. రెండేళ్ల నుంచి పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు. ఇన్నాళ్లూ తాను అధికారానికి కొత్త కావడంతో తనకు అప్పగించిన శాఖలపై అధ్యయనం చేయడానికేనని పవన్ కల్యాణ్ చెబుతున్నప్పటికీ ఆయన మాటలను క్యాడర్ నమ్మింది. బలీయమైన శక్తిగా....కానీ పవన్ కల్యాణ్ కు రాష్ట్రంలో బలీయమైన శక్తిగా, క్షేత్రస్థాయిలో పట్టున్న పార్టీగా జనసేనను తీర్చి దిద్దే ఉద్దేశ్యం మాత్రం కనిపించడం లేదు. ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలిసిన వ్యక్తి అని పవన్ ప్రశంసిచేవారున్నా ఆ డైలాగు సినిమాలకే సరిపోతుంది. బలముంటేనే కూటమిలో పై చేయి సాధించడానికి వీలవుతుంది. లేకుంటే జనసేన చేతులు కింద ఉండాల్సిందేనన్న వాస్తవ విషయాన్ని మాత్రం పవన్ కల్యాణ్ మర్చిపోతున్నారని పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటి వరకూ చాలా నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జులు లేకపోవడం, బూత్ లెవెల్ కమిటీలు నియమించకపోవడంతో పాటు జిల్లాల వారీగా నేతలతో సమావేశం కాకపోవడం కూడా పవన్ రాజకీయాలను లైట్ గా తీసుకుంటున్నట్లు తెలిసింది. ప్రస్తుత హోదాతోనే...ప్రస్తుతం ఆంధ్రా రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్. కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా ఆయన బిజీగా ఉన్నారు. పవన్ కళ్యాణ్ తన ప్రస్తుత హోదాతోనే వంద శాతం సంతృప్తిగా ఉన్నట్టు కనిపిస్తున్నట్లే ఉది. పవన్ కల్యాణ్ తీరు చూస్తుంటే తనకు ఈ బాధ్యత చాలు అన్నట్లు ఉంది. ఇది ఆయన సింప్లిసిటీకి నిదర్శనం కావొచ్చు, కానీ 'సీఎం .. సీఎం' అని నినదించే పవన్ కల్యాణ్ అభిమానుల ఆశలపై నీళ్లు చల్లినట్లేనని కామెంట్స్ వినపడుతున్నాయి. బూత్ స్థాయి కమిటీలు, నియోజకవర్గ ఇన్చార్జిల వ్యవస్థ లేకపోతే ఎన్నికల్లో కోరినన్ని సీట్లు కూడా దక్కవన్న ఆందోళన జనసైనికుల్లో ఉంది. పార్టీ ఏర్పాటయి పదేళ్లు కావస్తున్నా పటిష్టమైన క్యాడర్ అంటూ లేకపోవడం ఖచ్చితంగా బలహీనమే. ఓట్లగా మారాలంటే...మరొకవైపు పవన్ కల్యాణ్ కు సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. అవి ఓట్లగా మారతాయనుకుంటే పొరపాటే. గళం విప్పాలి. కాపు సామాజికవర్గం తానున్నానంటూ పవన్ గట్టి సంకేతాలను కూడా పంపగలగాలి. అప్పుడే సాలిడ్ ఓటు బ్యాంకు జనసేన సొంత మవుతుంది. మొన్నటి ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేటుతో విజయం సాధించడానికి యాభై శాతం పవన్ కల్యాణ్ క్రేజ్ అయితే. మరొక యాభై శాతం కూటమి పొత్తు వల్లనేనన్నది వాస్తవం. ఒంటరిగా ప్రభుత్వాన్ని స్థాపించే స్థాయికి ఇంకా పార్టీ ఎదగాల్సి ఉంటుంది. పవన్ కల్యాణ్ కింగ్ మేకర్ గానే ఉండదలచుకున్నట్లుంది. కింగ్ అవ్వాలన్న ఉద్దేశ్యం ఆయనలో కనిపించడం లేదన్న అభిప్రాయం జనసేన నేతల్లోనే వ్యక్తమవుతుంది. మరి పవన్ ఫ్యాన్స్ కోరిక తీర్చేలా మారతారా? లేదా? అన్నది చూడాలి.

# ఛత్తీస్ గఢ్ సరిహద్దులో మావోయిస్టుల భారీ డంప్ ధ్వంసం

భారీ విధ్వంసానికి ప్లాన్ చేస్తున్నట్లు ఇంటిలిజెన్స్ వర్గాల నుంచి సమాచారం అందింది. దీనితో రంగంలోకి దిగిన ప్రత్యేక బలగాలు, స్థానిక పోలీసు దళాలు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ తనిఖీల్లో మావోయిస్టుల ఆయుధ తయారీ కేంద్రాన్ని, ప్రదేశంలో మావోయిస్టులు నిల్వ చేసిన భారీ ఆయుధ గిడ్డంగిని గుర్తించారు. ఆయుధ తయారీ కేంద్రాన్ని ధ్వంసం చేసి, అక్కడున్న ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం, స్వాధీనం చేసుకున్న వాటిలో భారీ ఎత్తున ఐఈడీ పేలుడు పదార్థాలు, వైర్లు, డిటోనేటర్లు, మందుగుండు సామగ్రి మరియు కొన్ని దేశవాళీ తుపాకులు ఉన్నాయి. వీటితో పాటు మావోయిస్టులకు సంబంధించిన యూనిఫామ్‌లు, కిట్ బ్యాగులు మరియు విప్లవ సాహిత్యాన్ని కూడా భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు లభించడంతో ఆ ప్రాంతంలో అదనపు బలగాలను రంగంలోకి దించారు. మావోయిస్టులు భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకుని ఈ పేలుడు పదార్థాలను అమర్చాలని భావించి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతమంతా జల్లెడ పడుతున్నామని, అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

# కర్ణాటకలో సీఎం మార్పును డిసైడ్ చేసేది ఆయనే

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరదించేలా సీఎం సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర సీఎం మార్పు రగడపై అగ్రనేత నేత రాహుల్ గాంధీ నిర్ణయం తీసుకుంటారని అన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికే తామంతా కట్టుబడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం తన సొంతూరు మైసూరులో ఆయన మీడియాతో మాట్లాడారు.సీఎం మార్పుపై మీడియా పదేపదే చర్చించడంపై సిద్ధరామయ్య అసహనం వ్యక్తం చేశారు. "ఈ విషయంపై ఇన్ని ప్రశ్నలు ఎందుకు? నేను ఇప్పటికే శాసనసభలో దీని గురించి మాట్లాడాను. మళ్ళీ చర్చ అనవసరం" అని అన్నారు. తాను పూర్తికాలం సీఎంగా కొనసాగుతానని ఇటీవల అసెంబ్లీ వేదికగా ప్రకటించిన సిద్ధరామయ్య, తాజా వ్యాఖ్యలతో బంతిని అధిష్ఠానం కోర్టులోకి నెట్టారు.గతవారం మంత్రి కేఎన్ రాజన్న, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో భేటీ అయిన విషయంపై అడిగిన ప్రశ్నకు సిద్ధరామయ్య స్పందిస్తూ.. "డీకే శివకుమార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు. ఆయన్ను కలవడంలో తప్పేముంది?" అని ప్రశ్నించారు.మరోవైపు, సిద్ధరామయ్య, శివకుమార్ మధ్య ఆధిపత్య పోరుపై ప్రతిపక్ష బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది. కాంగ్రెస్ అధిష్ఠానానికి ఈ సమస్యను పరిష్కరించే సత్తా లేదని ఎద్దేవా చేస్తోంది. ఈ వారంలో డీకే శివకుమార్ ఢిల్లీ పర్యటనకు వెళ్లనుండటం, శనివారం జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి సిద్ధరామయ్యకు ఆహ్వానం అందే అవకాశం ఉండటంతో.. కర్ణాటక రాజకీయాలు మరింత వేడెక్కాయి.

# ఏపీలో అధికార పార్టీలకు కార్పొరేట్ అండ

ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ (టీడీపీ), జనసేన పార్టీలకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను భారీగా విరాళాలు అందాయి. ఫార్మా, పునరుత్పాదక ఇంధన (సోలార్), రియల్ ఎస్టేట్ రంగాలకు చెందిన ప్రముఖ కంపెనీలతో పాటు పలువురు వ్యక్తులు ఈ పార్టీలకు పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చారు. 2024 జూన్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, పార్టీలు తమ విరాళాల వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించాయి. ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో ఈ వివరాలకు ప్రాధాన్యత ఏర్పడింది.

**టీడీపీకి రూ.83.03 కోట్లు**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీకి 2024-25లో మొత్తం రూ.83.03 కోట్ల విరాళాలు అందాయి. గతేడాది వచ్చిన రూ.100.18 కోట్లతో పోలిస్తే ఇది రూ.17.15 కోట్లు తక్కువ. ఈ నిధులలో రూ.38 కోట్లను పేదల ఆరోగ్య పథకం వంటి కార్యక్రమాలకు కేటాయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. "మాకు అందిన ప్రతీ రూపాయికి జవాబుదారీగా ఉంటాం" అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.టీడీపీకి విరాళాలు ఇచ్చిన వారిలో ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ రూ.40 కోట్లతో అగ్రస్థానంలో నిలిచింది. హైదరాబాద్‌కు చెందిన నాట్కో ఫార్మా రూ.7 కోట్లు, బెంగళూరుకు చెందిన వర్సిటీ ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ రూ.5 కోట్లు, ఏబీ జనరల్ ట్రస్ట్ రూ.5 కోట్లు, ట్రయంఫ్ ట్రస్ట్ రూ.4 కోట్లు అందించాయి. ప్రకాశం జిల్లాకు చెందిన ప్రియా ఆక్వా ఫార్మ్స్, బెంగళూరుకు చెందిన యునైటెడ్ టెలీ లింక్స్ చెరో రూ.2 కోట్లు ఇచ్చాయి. సోలార్ విద్యుత్ రంగానికి చెందిన పలు కంపెనీలు కూడా టీడీపీకి నిధులు అందించాయి. ఇక వ్యక్తుల పరంగా శరత్ బాబు బొల్లినేని, కృష్ణ మోహన్ బొల్లినేని తలా రూ.2 కోట్లు విరాళంగా ఇచ్చారు.

**జనసేనకు రూ.25.33 కోట్లు**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీకి ఇదే ఆర్థిక సంవత్సరంలో రూ.25.33 కోట్ల విరాళాలు అందాయి. పార్టీకి ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి ఎలాంటి నిధులు అందకపోవడం గమనార్హం. జనసేనకు వ్యక్తులు, కార్పొరేట్ సంస్థల నుంచి విరాళాలు అందాయి. హైదరాబాద్ షాద్‌నగర్‌కు చెందిన రవికుమార్ ఆకుల అత్యధికంగా రూ.5 కోట్లు విరాళం ఇచ్చారు.హైదరాబాద్‌కు చెందిన ఆర్వీఎం కన్‌స్ట్రక్షన్స్ రూ.3 కోట్లు, డీవీకే కన్‌స్ట్రక్షన్స్ రూ.2 కోట్లు, నాట్కో ఫార్మా రూ.1 కోటి, ఉద్దరాజు శ్రీరామ లక్ష్మీపతి భోగరాజు రూ.1 కోటి చొప్పున విరాళాలు అందించారు. "రూ.10, రూ.20 ఇచ్చే చిన్న దాతలు, పెన్షనర్లు, పార్టీ కార్యకర్తల మద్దతు మరువలేనిది" అని జనసేన అధికార ప్రతినిధి అజయ్ కుమార్ వేములపాటి కృతజ్ఞతలు తెలిపారు.

**బీజేపీకి రూ.6,088 కోట్లు**

కాగా, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో బీజేపీకి ఏకంగా రూ. 6,088 కోట్ల విరాళాలు అందాయి. అంతకుముందు ఏడాదితో (రూ. 3,967 కోట్లు) పోలిస్తే ఇది 53 శాతం అధికం. గత ఆరేళ్లలో బీజేపీకి ఇదే అత్యధిక విరాళాల సేకరణ కావడం గమనార్హం. బీజేపీకి అందిన విరాళాలు, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌కు వచ్చిన నిధుల (రూ. 522.13 కోట్లు) కంటే దాదాపు 12 రెట్లు ఎక్కువ. డజనుకు పైగా ప్రతిపక్ష పార్టీలకు అందిన మొత్తం విరాళాలతో పోల్చినా, బీజేపీకి వచ్చిన నిధులు 4.5 రెట్లు అధికంగా ఉన్నాయి.

ఎలక్టోరల్ బాండ్ల స్థానంలో ఇప్పుడు ఎలక్టోరల్ ట్రస్టులు కీలక నిధుల సమీకరణ మార్గంగా మారాయి. బీజేపీకి అందిన మొత్తం విరాళాల్లో 61 శాతం, అంటే రూ. 3,744 కోట్లు ఈ ట్రస్టుల ద్వారానే వచ్చాయి. ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్, ప్రోగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్ట్ వంటివి ప్రధాన పాత్ర పోషించాయి. దేశంలోని అతిపెద్ద కార్పొరేట్ సంస్థలైన టాటా గ్రూప్, ఎల్&టీ, మేఘా ఇంజినీరింగ్, ఓపీ జిందాల్ గ్రూప్, మహీంద్రా వంటివి ఈ ట్రస్టులకు భారీగా విరాళాలు అందించాయి. అత్యధికంగా టాటా గ్రూప్ నిధులు సమకూర్చిన సంస్థగా నిలిచింది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, వేదాంత లిమిటెడ్ వంటి సంస్థలు కూడా బీజేపీకి భారీగా విరాళాలు ఇచ్చాయి.

# ఉద్యోగాలు మా బాధ్యత కాదు... చేతులెత్తేసిన పాక్ ప్రభుత్వం!

- మొదటి పేజి తరువాయి

బాధ్యత కాదని, ఆ పని పూర్తిగా ప్రైవేటు రంగమే చూసుకోవాలని పాక్ ఆర్థిక మంత్రి ముహమ్మద్ ఔరంగజేబు స్పష్టం చేశారు. తీవ్రమైన ఆర్థిక ఒడిదొడుకులు, ఉద్యోగాల కొరతతో సతమతమవుతున్న దేశంలో ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రస్తుతం పాకిస్థాన్‌లో నిరుద్యోగం రేటు 7.1 శాతానికి చేరింది. అధికారిక లెక్కల ప్రకారమే దేశంలోని 7.72 కోట్ల కార్మిక శక్తిలో 80 లక్షల మందికి పైగా ఉద్యోగాలు లేకుండా ఉన్నారు. పేదరికం, అల్పాదాయం పెరిగిపోవడంతో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో, ఉద్యోగ కల్పనకు అనువైన వాతావరణాన్ని సృష్టించాల్సిన ప్రభుత్వమే బాధ్యత నుంచి తప్పుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రైవేటు రంగం ఎందుకు విఫలమవుతోంది?**

సిద్ధాంతపరంగా ఉద్యోగాల కల్పనలో ప్రైవేటు రంగం కీలకమే అయినప్పటికీ, పాకిస్థాన్‌లో అందుకు అనుకూల పరిస్థితులు లేవు. నిరంతర రాజకీయ అస్థిరత, ఆర్థిక విధానాల్లో స్పష్టత లేకపోవడం, అనూహ్యంగా మారే పన్నుల విధానం, అధిక వడ్డీ రేట్లు, ఇంధన కొరత, కరెన్సీ అస్థిరత వంటి కారణాలతో ప్రైవేటు కంపెనీలు విస్తరణకు ముందుకు రావడం లేదు. దీనికి తోడు, నిర్మాణ, రియల్ ఎస్టేట్ వంటి రంగాలలో చట్టవిరుద్ధ శక్తులు, మాఫియాల బెదిరింపులు పెరిగిపోయాయని, బిల్డర్ల నుంచి భారీగా డబ్బు వసూలు చేస్తున్నారని అసోసియేషన్ ఆఫ్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ ఆరోపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో పెట్టుబడిదారులు వెనక్కి తగ్గుతున్నారు.

**కుప్పకూలుతున్న పారిశ్రామిక రంగం**

గడిచిన ఆరేళ్లుగా పాకిస్థాన్ పారిశ్రామిక రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. లాహోర్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నివేదిక ప్రకారం, తయారీ రంగంలో ప్రైవేటు పెట్టుబడులు 2019 ఆర్థిక సంవత్సరంలో రూ.706 బిలియన్ల నుంచి 2025 నాటికి రూ.377 బిలియన్లకు, అంటే ఏకంగా 46 శాతం పడిపోయాయి. కొత్త పెట్టుబడులు రాకపోగా, ఉన్న యంత్రాలను ఆధునికీకరించేందుకు కూడా నిధులు లేని దుస్థితి నెలకొంది. బంగ్లాదేశ్, వియత్నాం వంటి దేశాలతో పోలిస్తే పాకిస్థాన్‌లో విద్యుత్ ఛార్జీలు అధికంగా ఉండటం కూడా పోటీతత్వాన్ని దెబ్బతీస్తోంది.

ఉద్యోగాలను నేరుగా సృష్టించకపోయినా, వాటి కల్పనకు అవసరమైన స్థిరమైన విధానాలు, చౌక రుణాలు, నిరంతరాయ ఇంధన సరఫరా, శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ మౌలిక సమస్యలను పరిష్కరించకుండా బాధ్యతను ప్రైవేటు రంగంపైకి నెట్టడం వ్యూహం కాదు, అది బాధ్యతారాహిత్యమే అవుతుందని పాకిస్థాన్‌కు చెందిన ప్రముఖ ఆంగ్ల పత్రిక 'డాన్' తన కథనంలో విశ్లేషించింది.

# అమరావతిలో కల్చరల్ సెంటర్... సీఆర్డీఏ సమావేశంలో కీలక నిర్ణయం

- మొదటి పేజి తరువాయి

చేసి, పర్యాటకులను ఆకర్షించేలా పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు.

**56వ సీఆర్డీఏ అథారిటీ ఆమోదించిన అంశాలు**

అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ 2 ఎకరాల పరిధిలో రూ.103.96 కోట్లతో రీసెర్చ్ సెంటర్

అఖిల భారత సర్వీసు అధికారుల భవనాలకు అదనపు సౌకర్యాల కల్పనకు రూ.109 కోట్ల కేటాయింపు.

శాఖమూరు గ్రామంలో 23 ఎకరాల్లో ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భవనాల నిర్మాణం.

హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు తుళ్లూరులో 6 ఎకరాలు కేటాయింపు.

8400 క్యూసెక్కుల కెపాసిటీతో రూ.444 కోట్లతో ఫ్లడ్ పంపింగ్ స్టేషన్ ఏర్పాటు.

ఎల్పీఎస్ జోన్-8లో లే-అవుట్ల అభివృద్ధికి రూ.1358 కోట్లు కేటాయింపు.

202 ఎకరాల భూమి జరీబు లేదా మెట్ట ప్రాంతమా అని నిర్ధారణకు రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు. వ్యవసాయం, ఉద్యానవనం, భూగర్భ జలాలు, రెవెన్యూ, సర్వే విభాగాలకు చెందిన అధికారులతో కమిటీ ఏర్పాటు.

ఈ సమావేశంలో మంత్రి నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నాయకు లు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలతో ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరించింది. ఈ తీర్పును ఈడీ ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. దీంతో రాహుల్, సోనియా గాంధీతో పాటు ఈ కేసులోని ఇతరులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపే ఏజేఎల్‌కు కాంగ్రెస్ పార్టీ రూ.90 కోట్ల రుణం అందించింది. అందుకు బదులుగా ఏజేఎల్ కంపెనీ ఆస్తులను తమ ఆధీనంలోకి తీసుకుంది. అయితే ఈ వ్యవహారంలో సోనియా, రాహుల్, ఇతర కాంగ్రెస్ నేతలు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండేజ్, సుమన్ దూబే తదితరులు మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఈడీ ఆరోపిస్తోంది.ఏజేఎల్ కంపెనీ ఆస్తులను స్వాధీనం చేసుకున్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన వాటాదారులుగా ఉన్నారు. ఈ సంస్థ కేవలం రూ.50 లక్షలు చెల్లించి ఏజేఎల్‌కు చెందిన సుమారు రూ.2 వేల కోట్ల విలువైన ఆస్తులు పొందారని ఈడీ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది.

# మాస్కోలో కారు బాంబు దాడి.. రష్యాకు చెందిన కీలక జనరల్ మృతి

- మొదటి పేజి తరువాయి

చెందారు. ఈ విషయాన్ని రష్యా దర్యాప్తు సంస్థ వెల్లడించింది. రష్యా సాయుధ దళాల జనరల్ స్టాఫ్‌కు చెందిన ఆపరేషనల్ ట్రైనింగ్ డైరెక్టర్ అధిపతి లెఫ్టినెంట్ జనరల్ ఫనిల్ సర్వరోవ్, బాంబు దాడి ఘటనలో తీవ్ర గాయాలు కావడంతో మరణించినట్లు ఆ సంస్థ తెలిపింది.ఆయన కారు కింద అమర్చిన పరికరం పేలడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. అపార్టుమెంట్ దగ్గర కారు పార్కింగ్ ప్రాంతంలో జరిగిన ఈ దాడి వెనుక ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ హస్తం ఉన్నట్లు రష్యా అధికారులు అనుమానిస్తున్నారు. ఆ దిశగా అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

గత మూడేళ్లుగా రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఈ యుద్ధాన్ని ఆపేందుకు వివిధ దేశాలు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఉద్రిక్తతలు మాత్రం తగ్గడం లేదు. ఇటీవల కాస్పియన్ సముద్రంలోని రష్యా కీలక చమురు క్షేత్రంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులు నిర్వహించింది. మున్ముందు మరిన్ని దాడులు చేస్తామని కూడా హెచ్చరించింది.

# నంది అవార్డులపై కీలక ప్రకటన చేసిన మంత్రి కందుల దుర్గేశ్

టాలీవుడ్ కి ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ గుడ్ న్యూస్ చెప్పారు. ఉగాది నాటికి నంది అవార్డులు, నంది నాటకోత్సవాలు నిర్వహించాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా దీనికి సానుకూలంగా ఉన్నారని చెప్పారు. సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలోనే కీలక సమావేశం నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. తొలుత సినిమాటోగ్రఫీ, హోంశాఖల నేతృత్వంలో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహిస్తామని... ఏపీలో షూటింగులు, సినిమా టికెట్ రేట్లు, హై బడ్జెట్ సినిమాల టికెట్ ధరలపై చర్చిస్తామని చెప్పారు. ఆ సమావేశం అనంతరం సినీ ప్రముఖులతో సమావేశం నిర్వహిస్తామని, ఆ సమావేశాలకు సంబంధించిన తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. ఏపీలో షూటింగ్ చేసుకునే సినిమాలకు మరింత ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు.

# ట్రావెల్ వ్లాగర్ స్వాతి రోజాను అభినందించిన పవన్ కల్యాణ్...

- మొదటి పేజి తరువాయి

సాహస యాత్ర వివరాలు అడిగి తెలుసుకుని, భవిష్యత్ ప్రయాణాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. దేశవ్యాప్త పర్యటనలో భాగంగా కొన్ని వారాల క్రితం స్వాతి రోజా శ్రీశైలం సందర్శించారు. ఆ సమయంలో ఆమెకు వసతి, భద్రత పరంగా కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ వెంటనే స్పందించి, ఆమెకు శ్రీశైలంతో పాటు తిరుమల, శ్రీకాళహస్తి, విజయవాడ కనకదుర్గ ఆలయాల్లో ప్రత్యేక దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేశారు.విజయవాడలో దుర్గమ్మ దర్శనం పూర్తి చేసుకున్న అనంతరం స్వాతి నేరుగా పవన్ కల్యాణ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీశైలంలో తనకు ఎదురైన అనుభవాలను ఆమె పవన్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బైక్ రైడింగ్, మోటార్ సైకిళ్లపై తనకున్న ఆసక్తిని స్వాతితో పంచుకున్నారు.

# మేక తలలు నరికి, రక్తాభిషేకాలు చేయిస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు పెట్టిస్తున్నారని విమర్శించారు. మేక తలలు నరికి, రక్తాభిషేకాలు చేయిస్తూ వారిలో నేర ప్రవృత్తిని పెంపొందిస్తున్నారని దుయ్యబట్టారు. రౌడీ మూకలను కంట్రోల్ చేయడం, శాంతిభద్రతలను కాపాడటం పోలీసులకు సవాలుగా మారిందని అన్నారు. వైద్య కళాశాలల పీపీపీ విధానంలో భాగస్వాములైన వారిని అరెస్ట్ చేస్తామని జగన్ వార్నింగ్ ఇవ్వడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లోనే వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పారని, వచ్చే ఎన్నికల్లో కూడా మరోసారి బుద్ధి చెబుతారని అన్నారు.

రాష్ట్రాన్ని గంజాయి రహితంగా మార్చేందుకు ఈగల్ టీమ్ ను ఏర్పాటు చేశామని అనిత చెప్పారు. గంజాయి సాగును జీరోకు తీసుకొచ్చామని తెలిపారు. గంజాయి రవాణా చేసేవారిని పట్టుకుని కేసులు పెడుతున్నామని చెప్పారు. వైసీపీ నాయకులపై తాము కక్ష పెట్టుకోలేదని... కక్షసాధింపులకు పాల్పడితే వైసీపీ నాయకులు రోడ్లపై తిరుగుతారా? అని ప్రశ్నించారు.

# చెన్నూరులో ఆక్వా డెవిల్స్ డాన్స్ డాన్స్



## అధికారులే ప్రేక్షకులు

స్టాఫ్ రిపోర్టర్ మచిలీపట్నం (పెన్ పవర్) డిసెంబర్ 22కృష్ణా జిల్లా పెడన నియోజవర్గంలో ఆక్వా డెవిల్స్ చేస్తున్నాయినిన్న కాక మొన్న కృష్ణాజిల్లా కలెక్టర్ ట్రాక్టర్ నడిపి వ్యవసాయం గొప్పదనం ఏమిటో చూపించారు ఆయన ఎలాఖా లోనే పచ్చని పొలాల్లో చెరువులు అవతరిస్తున్నాయి. కేవలం అధికారుల నిర్లక్ష్యం ఇది ఎందుకంటే పెడన మండలం చెన్నూరు గ్రామం అంటే పచ్చని పొలాల పంటల సిరుల వేదిక ఆకలితో అల్లాడే జనానికి అండఈ గ్రామంలోని ఇలా జనం ఆకలి తీరేది చేపలతోనా అన్నంతోనా ఏమిటో ఆక్వా డెవిల్స్ తో అధికారులు దాసోహం అయ్యారుఎక్కడి నుంచో వచ్చిన ఈ మాఫియా పచ్చని పొలాలని ధ్వంసం చేస్తుంటే అధికారులు కళ్ళు అప్పగించలేదు అనుమతి ఇచ్చారు ఎందుకు రాజకీయ నాయకులే ప్రలోభమే కారణం ఇక చెన్నూరు ఆకలితో అలమట్టించాల్సిందేనా ఒకసారి చూడండి. **-మరిన్ని వివరాలు "పెన్ పవర్" సంచికలో చూద్దురు.**

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# కొత్త నాయకత్వం సమన్వయంతో పనిచేసి పార్టీ మైలేజ్ పెంచాలి

## రాష్ట్రంలో లోక్ సభ అధ్యక్షుడిగా ఎంపికైన ఏకైక మైనారిటీ నాయకుడు జాన్ సైదా : ప్రత్తిపాటి

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 22 : చిలకలూరిపేట : లోక్ సభ నియోజకవర్గాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎంపికలో టీడీపీ అధినాయకత్వం నిర్ణయం.. అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేశ్ ప్రాంతీయ సమీకరణలు, సామాజిక వర్గాల్లో సమతూకం పాటించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.నరసరావుపేట పార్లమెంట్ అధ్యక్షులుగా నియమితులైన షేక్ జాన్ సైదాను సోమవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటిని స్థానిక క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు కలిసేందుకు వచ్చిన నూతన నాయకుల్ని ఘనంగా సత్కరించిన ప్రత్తిపాటి.. నియోజకవర్గ పార్టీశ్రేణుల్ని పేరుపేరునా వారికి పరిచయం చేసి, విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.సోషల్ ఇంజనీరింగ్ కు ప్రాధాన్యత ఇచ్చారుజనాభా ప్రాతిపదికన అన్నివర్గాలకు ప్రాముఖ్యత ఇస్తూ సోషల్ ఇంజనీరింగ్ కు ప్రాధాన్యత ఇచ్చి అనుభవం, యువరక్తం మేళవింపుతో అభ్యర్థుల్ని ఎంపికచేయడం పార్టీ బలోపేతానికి, ప్రజాకర్షణ పెంపున కు తోడ్పడుతుందన్నారు. రాష్ట్రంలో లోక్ సభ అధ్యక్షుడిగా ఎన్నికైన ఒకే ఒక మైనారిటీ నాయకుడు జాన్ సైదా అన్న ప్రత్తిపాటి.. పల్నాడుజిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ముస్లిం మైనారిటీల ప్రాబల్యం అధికంగా ఉండటం కూడా అందుకు ఒక కారణమన్నారు. ప్రధాన కార్యదర్శిగా రాజకీయ నేపథ్యమున్న సీనియర్ నాయకుడు నల్లపాటి రాముని నియమించడం పార్టీ బలోపేతానికి దోహదం చేస్తుందన్నారు. ఇద్దరు నాయకులు సమన్వయంతో కూటమిప్రభుత్వ పనితీరు, సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి టీడీపీ మైలేజ్ పెంచాలని ప్రత్తిపాటి సూచించారు. వారిద్దరికీ టీడీపీ తరుపున అన్నివిధాల అండగా ఉండి సహకరిస్తామని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు.టీడీపీ ముస్లింల పక్షమని చెప్పేందుకు నాకు అప్పగించిన బాధ్యతలే నిదర్శనం : జాన్ సైదా (నరసరావుపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుల నా ఎంపికకు కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. నరసరావుపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల శాసనసభ్యులు, మాజీమంత్రులు. కీలక నేతలతో పాటు, పార్టీ కేడర్ నుసమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతాను. టీడీపీ ముస్లింల పక్షాన ఉంటుందని, మైనారిటీలకు అండగా నిలిచి, వారి సంక్షేమానికి పాటుపడుతుందని చెప్పేందుకు తనకు అప్పగించిన బాధ్యతలే నిదర్శనం. సీనియర్ నాయకుల సూచనలు, సలహాలతో యువనేతల సమన్వయంతో పార్టీని




పార్లమెంట్ వ్యాప్తంగా అన్ని వర్గాలకు చేరువ చేసేందుకు, ఓటు బ్యాంకు పెంచేందుకు శాయశక్తులా కృషి చేస్తాను." అని జాన్ సైదా తెలిపారువిలేకరుల సమావేశంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు,టీడీపీ నాయకులు , పెదకూరపాడు నియోజకవర్గం టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు


## తుబాడు సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు.



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 22 : నాదెండ్ల : మండలంలోని తుబాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గుమల్లి సాంబయ్య ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని కేక్ కటింగ్ చేసి ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా చంద్రబాబు ప్రభుత్వమే సూపర్-6 సహా , పలు పథకాలు అందిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ స్వార్థం వీడి, సమాజహితం, రాష్ట్రక్షేమం కోరుకోవాలని, అదే ఏసుక్రీస్తు మనకు చూపిన సన్మార్గమని ప్రత్తిపాటి హితవుపలికారు. వ్యక్తిగత విద్వేషాలు, వైషమ్యాలు, పరనిందల్ని ప్రభువు మెచ్చడన్నారు. క్రీస్తుబోధనలు ఆచరణలో పాటిస్తూ, ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆ కరుణామయునికి ఇచ్చే గొప్పకానుకని ప్రత్తిపాటి తెలిపారఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, డీఎం హరిగోపాల్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, గ్రామ నాయకులు గాదె రాయపు రెడ్డి, దగ్గుమల్లి వెంకటేశ్వర్లు, షేక్ యాసిన్, రాజు, వాసుమల్ల మారియ కుమారు, వెంకయ్య గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ తెలుగు కవుల మహాసభలకు ఆహ్వానం

### ప్రముఖ బాల సాహితివేత్త బి. మాన్ సింగ్ నాయక్





పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ 22:- - స్థానిక మండల కేంద్రమైన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కారంపూడి మెయిన్ లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నప్రముఖ బాలసాహితీవేత్త,కవి,గేయ రచయిత బి.మాన్ సింగ్ నాయక్ కఈ నెల 27,28 తేదీలలో విజయవాడలో జరిగే ప్రపంచ తెలుగు మహా సభలకు ప్రత్యేక ప్రతనిధిగా హాజరు కాగలరనీ ప్రపంచ తెలుగు కవుల సంఘం అధ్యక్షులు శ్రీ పొట్లూరి హరికృష్ణగారు ప్రత్యేక ఆహ్వాన పత్రంను అందించడం జరిగిం ఈ సందర్భంగా మాన్ సింగ్ నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్లమ్మ మరియు తోటి సిబ్బందితో పాటు మండల విద్యాశాఖాదికారులు అనిల్ కుమార్ , రవి కుమార్ మరియు సంఘ నాయకులు, సభ్యులు భాషాభిమానులు అభినందనలు తెలిపారు

# పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించెందుకు తగిన చర్యలు తీసుకోవాలి

## బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు

పెన్ పవర్,డిసెంబర్ 22,అద్దంకి పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు సంతమాగులూరు సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. సోమవారం సంతమాగులూరులో సర్కిల్ పరిధి లోని మిన్నేకల్లు గ్రామం లో యస్సి యస్ టి కేసు లో భాగంగా విచారణ నిమిత్తం సంతమాగులూరు మండలం వచ్చారన్నారు .పుట్టావారిపాలెం సమీపంలో ఉన్న సంతమాగులూరు పోలీస్ స్టేషన్ కార్యాలయాన్ని ఆయన వార్షికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయంలోని కేసుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన



డీఎస్పీ, పెండింగ్ కేసుల పరిష్కారానికి దశలవారీ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అలాగే సంతమాగులూరు సర్కిల్ పరిధిలో ఇటీవల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో, వాటిని అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు మిన్నెకల్లు గ్రామంలో ఎస్సీ%-%ఎస్టీ కేసు విచారణమండలంలోని నిన్నెకల్లు గ్రామంలో ఈ నెల 17వ తేదీన నమోదైన ఎస్సీ%-%ఎస్టీ కేసు విషయమై బాధితులు, నిందితులను విచారించినట్లు డీఎస్పీ రామాంజనేయులు తెలిపారు. గ్రామానికి చెందిన కుంభ కోటేశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, అదే గ్రామానికి చెందిన మాలంపాటి కోటేశ్వరరావు కులం పేరుతో దూషించి దుర్భాషలాడినట్లు కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కేసుకు సంబంధించి గ్రామంలోని ఇరువర్గాల సాక్షులను కూడా విచారించినట్లు డీఎస్పీ తెలిపారఈ కార్యక్రమంలో సంతమాగులూరు సీఐ కె. వెంకట్రావు, బల్లికురవ ఎస్సై నాగరాజు స్థానిక పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మల్టీమీడియా అసోసియేషన్ పాత్రికేయ మిత్రుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

పెన్ పవర్, డిసెంబర్ 22, అద్దంకి : సంతమాగులూరు మండలంలోని ఆదర్శ మల్టీ మీడియా అసోసియేషన్ సభ్యులైన పాత్రికేయ మిత్రులందరూ కలిసి సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు . మిత్రులందరు కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అసోసియేషన్ ఏర్పాడిన తరువాత మొదటిసారిగా క్రిస్మస్ పండుగ రావటం మిత్రులందరు సోదర భావంతో కలసి క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషదాయకంగా ఉందని అసోసియేషన్ అధ్యక్షులు అంగలకుదిటి కోటేశ్వరరావు అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ తరపున మిత్రులందరికీ ఆర్థిక తోడ్పాటును, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ ఫలాలు అందరికీ లబ్ధి జరిగాలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎవరికైనా సమస్య వస్తే తోడ్పాటును అందిస్తానని పేర్కొన్నారు. అనంతరం అందరికీ భోజన సదుపాయాలు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ మల్టీ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు అంగలకుదిటి కోటేశ్వరరావు తో పాటు మండలంలోని రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు జూటూరి ఆదినారాయణ, ఆదర్శ మల్టిమీడియా




అసోసియేషన్ ఉపాధ్యక్షులు పిల్లలమఱ్ఱి అశోక్ కుమార్, కార్యదర్శి షేక్ నాగూర్ వలి, కోశాధికారి సన్నెగంటి ఆంజనేయులు, ఉప కార్యదర్శి ధూళిపాళ్ళ చంద్రశేఖర్, సభ్యులు కంభం పాటి వినోద్ కుమార్, షేక్ ఖాదర్ మస్తాన్, మందా సురేష్, భీమవరపు సుబ్బారావు, గుండుమల్లి అనిల్ కుమార్, కృష్ణ, కందిమళ్ళ ఆదినారాయణ, మిత్రులు పాల్గొన్నారు

## హైవెండ్ హై స్కూల్‌లో గణిత దినోత్సవ సంబరాలు

పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 22

కర్లపాలెం: కర్లపాలెం లోని హైవెండ్ హై స్కూల్ లో సోమవారం రామానుజమ్ జయంతి సందర్భం గా గణిత దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా డైరెక్టర్ బి.వెంకట జ్యోతి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలను సమర్పించి వారి విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థుల గణితానికి సంబంధించిన చార్ట్స్,మోడల్స్ ప్రదర్శన అందర్నీ మరింతగా ఆకట్టుకుంది. ఈ సందర్భం గా జరిగిన గణిత స్థాయి నిర్ధారణ పరీక్షలలో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలలో నిలచిన విద్యార్థులకు డైరెక్టర్ వెంకట జ్యోతి బహుమతులను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.గణిత దినోత్సవం లో భాగంగా విద్యార్థులకు గణిత ఉపాధ్యాయులు రఫీ,రాజ్య లక్ష్మి,హిమ బిందు గణిత మెలకువలను నేర్పించారు కార్యక్రమాలను చైర్మన్ ఉదయ చంద్ర రావు డైరెక్టర్ చాందిని లు పర్యవేక్షించారువిద్యార్థికి బహుమతి అందచేస్తున్న డైరెక్టర్ వెంకట జ్యోతి



## అట్టహాసంగా జరిగిన జాతీయ గణిత దినోత్సవం

### సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్



కారంపూడి పెన్ పవర్, డిసెంబర్ 22 : -పల్నాడు జిల్లా కారంపూడి మండలం స్థానిక సెయింట్ జోన్స్ హై స్కూల్ స్కూల్లో జాతీయ గణిత దినోత్సవం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరెస్పాండెంట్ రెవరెండ్ మఱ్ఱి అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఖ్యలో అందాలను గుర్తించిన రామానుజన్ సంస్కరించుకోవటం ఎంతో సంతోషం ఉందని ఆయన తెలిపారు. నిత్యజీవితంలో రోజు లెక్కలు వేసుకుంటూ సాగిస్తాం ఈ సందర్భంగా జన్మదిన జరుపుకోవడం సంతోషం ఉందన్నారు ఈ కార్యక్రమం భాగంగా స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ బినోమ మ్యాక్స్ అనేదిఈ ప్రపంచంలో లెక్కలు (%మీథ్ష్టుఎమ్‌అఎం%) రానిది ఎవరికో తెలుసా?'మన అమ్మలకి.. మన నాన్న' కుటుంబ ఆదాయాన్ని కూడడమే తప్ప..తీసివేయడం రాదు!కుటుంబంలో ప్రేమ, ఆత్మీయతలను హెచ్చించడమే తప్ప..భాగించడం ల లెక్కలు అస్సలే తెలియవు..ఎందుకంటే ఎన్ని డబ్బులిచ్చినా తిరిగి వడ్డీతో అడగడం తెలీదు.మన వాళ్లకు రామానూజన్ నంబర్.1729 అంటే తెలీదు.వాళ్లకు తెలిసింది ఒక్కటే17 ఏళ్ల వరకు చదివించాలి 29 ఏళ్లలో పిల్లాపాపలతో సెటిల్ అవ్వాలివాళ్లకు తెలిసిందకుటుంబంలో మ్యాట్రిక్స్‌ప్రేమల్ని, గౌరాభిమానాల్ని సర్వ సమానంగా పంచే ఆల్ జీబ్రా!ఇంటిని అందంగా, సౌకర్యవంతంగా ఉంచే త్రికోణమిఇంటి జమా ఖర్చులను చూసే సాంఖ్యక శాస్త్రం అని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నృత్య ప్రదర్శన క్విజ్ పోటీ, నాటకాలు ప్రదర్శించడం జరిపారు. గణిత శాస్త్ర పోటీపడిన విద్యార్థి ఎక్కువ మార్కులు ప్రావీణ్యం చూపించిన వారికి బహుమతి కరస్పాండ్ చేతుల మీదుగా బహుమతులు అందించారు

## దేవస్థానం ఇంజనీర్ కు నివాళులు



శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్ ,22 :శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న పి మురళీధర్ రెడ్డి కి నివాళులర్పించిన పట్టణ వైఎస్ఆర్సిపి యువజన అధ్యక్షులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి ఇటీవల శ్రీ కాళహస్తి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా పనిచేస్తున్న మురళీధర్ రెడ్డి డిసెంబర్ 12వ తేదీన అకస్మాత్తుగా మృతి చెందారు సోమవారం నిర్వహించిన కర్మ క్రియల నందు పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో మురళీధర్ రెడ్డి సార్ ఎంతో అంకితభావంతో పనిచేసే వారిని తోటి వారితో ఎంతో మర్యాదపూర్వకంగా నడుచుకునేవారని తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు పరగాడ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ స్వామి తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి పోలీస్ హాకీ పోటీల్లో ప్రతిభ చూపిన తిరుపతి జిల్లా పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ అభినందనలు.



తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 22:తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు ఈరోజు 74వ ఆల్ ఇండియా పోలీస్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు 2025%-%26, రాజ్‌కోట్ సిటీ, గుజరాత్ రాష్ట్రం నందు నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహించి ప్రతిభ కనబరిచిన తిరుపతి జిల్లా పోలీస్ సిబ్బంది టీఎస్ అమృత్ కుమార్ (పిసి%-%873), ఈస్ట్ పోలీస్ స్టేషన్ మరియు ఎం. వరముని (పిసి%-%1037), బిఎన్ కండ్రిగ పోలీస్ స్టేషన్ వారిని జిల్లా పోలీస్ కార్యాలయంలో అభినదించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో రాష్ట్రానికి మరియు జిల్లా పోలీస్ శాఖకు గౌరవం తీసుకువచ్చినందుకు ఇరువురు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి క్రీడా ప్రతిభను ప్రశంసించారు. అలాగే, పోలీస్ శాఖలో క్రీడలకు ప్రోత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో వారి సేవలకు గుర్తింపుగా రివార్డు ప్రకటించారు

## బోళా శంకరుని సేవలో : కంచి పీఠాధిపతులు



శ్రీకాళహస్తి,పెన్ పవర్, డిసెంబర్,22 :కంచి పీఠాదిపతులు శివకాళి శక్తి పీఠం శ్రీ శ్రీ శ్రీ మోహన నంద స్వామీ శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దశనార్థం విచ్చేశారు వీరిని తంగేళ్లపాలెం సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ మరియు ఖాదర్, చందు మహేష్, దగ్గరుండి దర్శనం చేయించి వేద పండితుల ఆశీర్వచనం చేసి స్వామి అమ్మవార్ల జ్ఞాపికను అందజేశారు.

## ఏపీ ఆర్ ఎస్ ఏ శ్రీకాళహస్తి డివిజన్ యూనిట్ సంయుక్త కార్యదర్శిగా నియామకమైన బి.నారాయణస్వామి



తొట్టంబేడు , పెన్ పవర్ , డిసెంబర్ 22 :ఏపీ ఆర్ ఎస్ ఏ శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో తొట్టంబేడు మండల రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న బి. నారాయణస్వామి ని సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నారా యణ స్వామి మాట్లాడుతూ ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా తాము ముందుండి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. తమకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యాలయంలోని తమతోటి అధికారులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తొట్టంబేడు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు నారాయణస్వామికి దృశ్యాలువ కప్పి, పూలమాలవేసి ఘనంగా సత్కరించారు.

## ఉపాధి హామీ పేరును మారిస్తే ఊరుకోం బికేయం యుధర్నా

శ్రీకాళహస్తి ,పెన్ పవర్, డిసెంబర్, 22 :శ్రీకాళహస్తి మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సవరణకు వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా చేయడం జరిగింది. జరిగిన ధర్నాకు ముఖ్య అతిథులుగా సిపిఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల డిసెంబర్ 15వ తేదీ పార్లమెంటులో ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు నిర్వహిస్తున్న అందులో భాగంగా శ్రీకాళహస్తిలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. యూపీఐ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి 2005లో వామపక్షాల ఎంపీలు ఒత్తిడి మేరకు కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో కూలి మీద ఆధారపడిన వారందరికీ జాబ్ కార్డులు ఇచ్చి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చేయడం జరిగింది.నుండి నేటి వరకు 20 సంవత్సరాల పాటు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు రైతులకు ఉపయోగపడుతుంది. కేంద్ర ప్రభుత్వం కొత్తగా పేరు మార్చి 120 రోజులు పని దినములు కల్పిస్తామని పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది. గతంలో 200 రోజులు పని దినాలు కల్పించాలని ఒక రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని పనులు చేసే ప్రదేశంలో టెంట్లు మజ్జిగ మెడికల్ చుట్టూ త్రాగునీరు కూలీలకు పనిముట్లు అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



చేశారు. ఇండియా ప్రభుత్వం ప్రజలకు వ్యవసాయ కూలీలకు మేలు చేసే సవరణ చేయకుండా నిధులను కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేయడానికి మహాత్మా గాంధీ పేరును తీసేసి ఆ స్థానంలో వి బి జి రామ్ జి పేరు మార్చడం దూరదృష్టమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు .పెట్టిన పేరును తొలగించి గతంలో ఉన్న గాంధీజీ ఉపాధి హామీ పథకాన్ని హామీ పునరుద్దించాలని కోరారు. అనంతరం సంబంధిత అధికారులు శాంతి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాసారుపు నరసయ్య మల్లికార్జున అయ్యప్ప సుబ్బమ్మ ధనలక్ష్మి రమేష్ దేవా అంకయ్య నాయుడు కృష్ణయ్య అంకమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ ప్రదర్శనలు

శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్ ,22 :శ్రీకాళహస్తి రూరల్ మండలం ముచ్చువోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రపంచ మేధావి గణిత శాస్త్ర కోవిదుడు శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులు గణిత శాస్త్ర ప్రదర్శనలు నిర్వహించారు .ఇవి పలువురిని ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థులు గణితంలో వారి మేధస్సును వెలికి తీసేలా ప్రదర్శనలు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయిని నిర్మల కుమారి విద్యార్థుకు వ్యాసరచన వ్యాసరచన వకృత్వ వకృత్వ క్విజ్ పోటీలు నిర్వహించారు అనంతరం విద్యార్థులచే పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ సుబ్రహ్మణ్యం శర్మ నరసింహులు చంద్ర నాగరాజు ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. వ్యాసరచన వకృత్వ క్విజ్ పోటీలు నిర్వహించిన గెలుపొందిన వారికి 30 మంది విద్యార్థులకు మెడల్స్ బహుమతులు సర్టిఫికెట్లు ప్రధానోపాధ్యాయులు చిరంజీవి గణిత శాస్త్ర టీచర్ నిర్మల కుమారి అందించారు




## జనతా వారది ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 22.బుచ్చిరెడ్డిపాలెం లోని తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం భారతీయ జనతా పార్టీ అర్బన్ అధ్యక్షులు రామిశెట్టి కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో జనతా వారధి పేరుతో మండల తాసిల్దార్ గౌరవనీయులు అంబటి వెంకటేశ్వర్లు వినతిపత్రం ఇవ్వడం జరిగిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాలు పట్టుకొని నినాదాలు చేసినారు భారత ప్రధానమంత్రి గౌరవనీయులు శ్రీ నరేంద్ర మోడీ స్థానికసంస్థలైనటువంటి పంచాయితీలు, నగర పంచాయతీలు,మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు మరియు మండల పరిషత్ లకు 14వ 15వ ఆర్థిక సంఘం నిధులు విపరీతంగా ఇస్తున్నారు. పైనీదులే కాకుండా అనేరకమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అనేక రకమైన నిధులు వందల కోట్లు ఇస్తుంటే, ఎక్కడ కూడా శిలాఫలకాల మీద భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో కేంద్ర ప్రభుత్వం పేరుగాని లేకుండా అదేవిధంగా ఇన్ని నిధులు వస్తున్నా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిధులు, సంక్షేమ పథకాలుగురించి ప్రభుత్వ అధికారులు చెప్పకపోవడం చాలా బాధాకరంగా ఉంది. ఇటువంటి పని చేస్తున్నటువంటి అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు, కేంద్రం రాష్ట్రప్రభుత్వానికి అనుసంధానముగా ఇస్తున్న నిధులకుశిలాఫలకాలపైనరేంద్ర మోడీ గారి ఫోటో వేయాలి మరియు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పేరు వ్రాయాలి అధికారులు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం గురించి, అభివృద్ధికి ఇస్తున్న నిధులు గురించి ప్రజలకు వివరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుచున్నావ ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కసా శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి ఆలూరు నాగవేణి జిల్లా వర్గ సభ్యులు రామిశెట్టి మోహన్ బాబు సీనియర్ నాయకులు మాచవరం శ్రీనివాసులు గంగపట్నం శ్రీనివాస్ తేజ కార్బన్ ప్రధాన కార్యదర్శి హెూలీ సురేంద్ర ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఓలా నరసింహులు జిల్లా ప్రధాన కార్యదర్శి మహిమలూరు ప్రవీణ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు పార్లపల్లి మహేష్ నాయుడు అర్బన్ ప్రదర్శనలు సందల్లా నాగేశ్వరరావు అర్బన్ కార్మికులు గంధం చిట్టి సురేష్ రాష్ట్ర వెంకట నాగార్జున్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలలో వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు

ఏర్పేడు : పెన్ పవర్, డిసెంబర్ 22 :శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండల పరిధిలోని గుండ్ల కండ్రిగ గ్రామంలో ఆదివారం రాత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మండల ఇన్‌చార్జి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చుతూ ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు జయముని, రాజా, గుండయ్య, తులసి, సాంబయ్య, అనిల్ తదితరులు పాల్గొని జగన్మోహన్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పార్టీని అభిమానించే యువకులు, మహిళలు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు మరింత శోభ చేకూర్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి పాలనలో



అమలైన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువచ్చాయని కొనియాడారు. భవిష్యత్తులోనూ ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు

## తొట్టంబేడు పంచాయతీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

శ్రీకాళహస్తి , పెన్ పవర్, డిసెంబర్, 22 :తొట్టంబేడు మండలంలోని తొట్టంబేడు పంచాయతీ పరిధిలోని సచివాలయం 1,2 లోని పరిధిలోగల బంగారమ్మ కాలనీ, సాయి నగర్, ఎల్ఐసి కాలనీ, ఈదులు గుంట, శ్రీరామ్ నగర్,చిలక వారి కండ్రిగ, రామచంద్రపురం ప్రాంతాల్లో తొట్టంబేడు మండలం అధ్యక్షులు రావెళ్ల మునిరాజు నాయుడు, మండలం ఎంపీడీవో సురేంద్రనాథ్ సూచనల మేరకు పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా పంచాయతీ కార్యదర్శి హరిప్రియ సర్పంచ్ సుబ్బయ్య ఆధ్వర్యంలో సోమవారం చేయిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుబ్బయ్య మాట్లాడుతూ ఇటీవల వచ్చిన వరదలతో చెత్తాచెదారం పేరుకుపై దుర్వాసన వస్తుందన్నారు. దీంతో పంచాయతీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులతో చెత్తా, చేదరాలు తొలగించడం , దోమల నివారణకు స్ప్రే చేయించడం,బ్లీచింగ్ చల్లడం



చేసామని అన్నారు. పంచాయతీలో ఎక్కడా ఎటువంటి రోగాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ భీమాల భాస్కర్ ముదిరాజ్,తొట్టంబేడు మండల టిడిపి కార్యదర్శి మణి ముదిరాజ్, రామచంద్రపురం టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## విశ్వోదయ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు.



కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )డిసెంబర్ 22డాక్టర్ లక్ష్మీ కృష్ణారావు విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాల లో సోమవారంజాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిసెంబర్ 22 శ్రీ శ్రీనివాస రామానుజన్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ .డి. చౌదరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం నుండి వచ్చి భారతదేశాన్ని గణిత విజ్ఞానంలో ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన గణిత మేధావి శ్రీ శ్రీనివాస రామానుజన్ను స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని, తాను జీవించినంత కాలం తన జీవితాన్ని గణిత పరిజ్ఞానాభివృద్ధికి అంకితం చేసి, పట్టుదల కృషితో తన జీవితాన్ని అంకితం చేసిన గణిత మేధావి అని కొనియాడారు. వారి జీవిత విశేషాలు వివరిస్తూ ప్రపంచాన్ని గణిత విజ్ఞానంలో భారతదేశం వైపు చూసేలా చేసిన మహనీయుడిని గుర్తించుకుని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. అనంతరం పదవ తరగతి 100 డేస్ యాక్షన్ ప్లాన్ ప్రోగ్రాం పని తీరును పరిశీలించి, తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. మధ్యాహ్న భోజన పథకం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## నలంద స్కూల్ సైన్స్ ఫేర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే.



కావలి : పెన్ పవర్- (ఆర్సీ ఇంచార్జ్ ) డిసెంబర్-22కావలి పట్టణం గాయత్రి నగర్‌లోని నలంద హైస్కూల్‌లో సోమవారం నిర్వహించిన సైన్స్ ఫేర్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ ప్రాజెక్ట్ వర్క్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు తయారు చేసిన వివిధ శాస్త్రీయ నమూనాలు, పరిశోధనాత్మక ప్రాజెక్టులను శ్రద్ధగా పరిశీలించారు. ప్రతి ప్రాజెక్ట్ వెనుక ఉన్న ఆలోచన, శాస్త్రీయ దృక్పథాన్ని తెలుసుకుంటూ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇలాంటి సైన్స్ ఫేర్ కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, ఆలోచనా శక్తిని పెంపొందిస్తాయని అన్నారు. చిన్న వయస్సులోనే శాస్త్రీయ ఆలోచనలు అలవర్చుకుంటే భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, పరిశోధకులుగా ఎదుగుతారని చెప్పారు. అలాగే విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తమ తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల పాత్ర విద్యార్థుల జీవితంలో కీలకమని, వారిని సరైన దిశలో నడిపిస్తే సమాజానికి మంచి పౌరులు తయారవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బి పి ఎస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే.




కావలి : పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )డిసెంబర్-22

కావలి పట్టణంలో అతి పెద్ద ఐస్‌క్రీమ్, స్వీట్స్,బేకరీని నూతన భవనంలో రూపొందించిన సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చేతుల మీదగా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కి బెజవాడ ప్రకాష్ రావు దంపతులు,పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే పూజా కార్యక్రమంలో పాల్గొని, వ్యాపారం సక్రమంగా అభివృద్ధి చెందాలని, సంస్థ మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కావలి ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించేలా ఇలాంటి వ్యాపార సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని బెజవాడ ప్రకాష్ రావు దంపతులకు సూచించారు. అనంతరం బెజవాడ ప్రకాష్ రావు దంపతులను ఎమ్మెల్యే ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిపిఎస్ ద్వారా కావలి పట్టణ ప్రజలకు క్వాలిటీ ఐటమ్స్ స్వీట్స్,బేకరీని అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, వ్యాపారవేత్తలు,అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
శ్రీ పొట్టి శ్రీరాములు
తిరుపతి | నెల్లూరు | చిత్తూరు

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధ్యాయు పథకం రద్దు చేయటం



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 22.పేదల ఉపాధి ఉసురు తీస్తున్నార గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం ద్వారా వారి ఉపాధిని తీసేయడాన్ని ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం సిపిఎం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీవి పథకాన్ని మార్పు చేస్తూ కొత్త పథకాన్ని ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అనంతరం ఎంపీడీవో రంతుల్లయ్యకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం ప్రవేశపెట్టినప్పటి నుండి 20 సంవత్సరాలు పాటు గ్రామీణ గ్రామీణ పేద కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నదని ఈ పథకం మంజూరైన లక్షా ఇరవై వేల కోట్లు ఏడాదికి ఉపయోగించుకొని గ్రామాలు అభివృద్ధి పథంలో నడిచాయి. అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేర్లు పిచ్చి తోటి మహాత్మా గాంధీ పేరును తొలగించే సంకల్పంతో ఈ పథకానికె ఏసురు పెట్టారు. ఈ పథకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 90% 10% వాటాతో అమలు చేసేవారన్నారు. ఈ పథకానికి జి రామ్ జి అనే నామకరణం చేసిన తర్వాత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60% 40% వాటాలతో మరో పథకం నిర్వహణలోకి వస్తుందన్నారు. గతంలో 10% నిధులు సమకూర్చేందుకు ఆపసోపాలు రాష్ట్రాలు పడ్డాయని 40% వాటా ఇచ్చే పరిస్థితిలేనందున తొందర్లోనే ఈ పథకాన్ని రద్దు చేసే అవకాశం ఉందన్నారు. దీనివలన గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు పనులు లేక బతుకు తెరువు కోసం వలసలు పోయే ప్రమాదం ఉందన్నారు. అందువలన కేంద్ర ప్రభుత్వం వెంటనే కొత్త పథకాన్ని రద్దుచేసి పాతగా ఉన్న ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకాన్ని కొనసాగించాలన్నారు . రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమిప్రభుత్వం బలం వల్లే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉందని కేంద్ర ప్రభుత్వాన్ని మెడలు వచ్చి పని చేయించుకోవాల్సిన కూటమి పాలకులు వారి అడుగులకు మడుగులకు వత్తుతూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దెబ్బతీస్తూ ఉపాధ్యాయులు అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ వెంకట్ రాజు సిఐటి మండల కార్యదర్శి చల్లా కొలుసు మల్లికార్జున వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు అధ్యక్షులు తవ్వి రమణయ్య రైతు సంఘం నాయకులు షేక్ జానీ భాష కందికట్టు వెంకటరమణయ్య సిఐటియు నాయకులు మాలాద్రి మున్నా కార్యకర్తలు పాల్గొన్నారు

## పలమనేరు యూటీఎఫ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక





పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 22,: పలమనేరు మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూ.టి.ఎఫ్) డివిజన్ ఆఫీసునందు సోమవారం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘ జిల్లా నాయకులు కృష్ణమూర్తి తెలిపారు. ఈ కమిటీలో మండల గౌరవ అధ్యక్షులుగా రామచంద్ర, అధ్యక్షులుగా భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా సాలేహా,సహాధ్యక్షులుగా సుబ్రమణ్యం ,రేవతి, కోశాధికారిగా ఆరిఫ్, కార్యదర్శులుగా శేఖర్,దేవిప్రియ, ఆనందాచారి, ప్రత్యూష,నరేంద్ర, నాగరాజు,జిల్లా కౌన్సిలర్లుగా హరిక్రిష్ణ, మంజుల రాణి, షణ్ముగం శెట్టి,రమేష్, మహిళా కన్వీనర్ గా ఇందిరాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా ఇందులో ఎన్నుకోబడిన సభ్యులు విద్యాభివృద్ధికి సంఘాభివృద్ధికి మరియు ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నూతన మున్సిపాలిటీ ఆఫీస్ స్లాబ్‌కి టెంకాయ కొట్టి చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 22.

వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ కార్యాలయం భవన నిర్మాణానికి మూడవ స్లాబ్ వేస్తున్న నేపథ్యంలో మూడవ స్లాబ్ కి టెంకాయ కొట్టి పనులు ప్రారంభించిన బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్మన్ శ్రీమతి మోర్ల సుప్రజ మురళి ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ పునాదులకే పరిమితమైన ఈ మున్సిపల్ భవన నిర్మాణం గౌరవనీయులైన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో ఈ భవన నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లి ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ భవన నిర్మాణాన్ని పూర్తిచేయాలని, ఎమ్మెల్యే సూచించారని తెలియజేశారు... ఈ భవన నిర్మాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడతామని, ఈ భవన నిర్మాణం పూర్తయితే బుచ్చిరెడ్డిపాలెం ప్రజలకు మరింత సేవలు అందిస్తామని, ఈ భవన నిర్మాణాన్ని ఉగాది కల్లా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తీసుకొని రావాలనుకుంటున్నామని, కాబట్టి ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయడానికి, పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, చైర్మన్ తెలియజేశారు.... ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి .బాలకృష్ణ, వైస్ చైర్మన్లు ఎరటపల్లి వెంకట శివ కుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్, కౌన్సిలర్లు నాగరాజు, రహమత్ భాష, బెలూమ్ మల్లారెడ్డి, పుట్ట లక్ష్మీకాంతమ్మ, తాళ్ల వైష్ణవి, టిడిపి నాయకుడు పటాన్ మహబూబ్ బాషా, కాంట్రాక్టర్ వెంకట శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్, జగన్...ఇద్దరూ ఫేక్ లీడర్లే!

### -బిసి విభాగం, తెలుగుదేశం పార్టీ

శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,డిసెంబర్, 22 :అబద్ధపు మాటలతో,నకిలీ నాటకాలతో అమాయకపు తెలంగాణా సమాజాన్ని మోసగించిన కెసిఆర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకాన్ని అభూతకల్పనలతో మోసగించి దోచుకున్న జగన్ రెడ్డి... ఇద్దరూ కూడా ఫేక్ లీడర్లే అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం నాయకులు ఆరోపించారు. మరుగున పడిన తన రాజకీయ జీవితాన్ని పునరుజ్జీవనం చేసుకోవడానికి ప్రతీసారీ అటు చంద్రబాబు ని, ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దోషులుగా చిత్రీకరించి, తెలంగాణా పౌర సమాజాన్ని మోసగించి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న ఫాం హౌస్ పులకేశి కెసిఆర్ నిన్నటి రోజున తన మానస పుత్రుడు జగన్మోహనుడి జన్మదినాన్ని పురస్కరించుకొని చంద్రబాబు నాయుడు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. చంద్రబాబు అంటే కేవలం ఒక పేరు కాదు.. ఒక బ్రాండ్ అని, ఆయనపై విమర్శలు చేసే ముందు మీ స్థాయి ఏంటో లక్ష సార్లు ఆలోచించుకోవాలని హితవు పలికారు. చంద్రబాబు చరిత్ర సృష్టించే వారని, ఆయనను విమర్శించే వారు ఎప్పటికి చరిత్రలో నిలవరని ఎద్దేవా చేశారు. కెసిఆర్ గారు చెప్పినట్లు ఫేక్ ఒప్పందాలు చేసుకున్నది, ఆయన శిష్యుడు జగన్ పెట్టిన ఇన్వెస్టర్ సమిట్లో అని తెలిపారు. చాలా రోజుల తరువాత నిద్ర లోంచి బయటకు వచ్చి క్రియాశీలకం అయ్యారు కదా, మర్చిపోయి ఉంటారని ఎద్దేవా చేశారు. 2023 మర్చిలో మీ ఫేక్ జగన్, ఒక ఫేక్ ఇన్వెస్టర్ సమ్మిట్ పెట్టాడు. 13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని అందరితో ఫోటోలు దిగాడు. ఆ ఒప్పందాలు చేసుకున్నది విశాఖ బీచ్ రోడ్డులో ఉన్న చైనీస్ నూడిల్స్ బండి వాడితో, ఆ వీడియో విపరీతంగా వైరల్ అయిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలని, ఇక చంద్రబాబు తెచ్చిన పెట్టుబడుల గురించి ఫాం హౌస్ లో ఉన్న మీకు, బెంగుళూరు ప్యాలెస్ లో ఉన్న మీ శిష్యుడుకి తప్ప, ప్రపంచం మొత్తం కనిపిస్తున్నాయని, ఒకసారి కళ్ళకు వైద్యం చేయించుకొని చూడటానికి ప్రయత్నించమని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండలం ప్రధాన కార్యదర్శి నాయకులు మణి,గాజుల భగత్, గంగానపల్లి రమేష్,సులేమాన్ తదితరులు పాల్గొన్నారు



## మూడోవరోజు శిక్షణ కార్యక్రమం.

### ముఖ్యఅతిథిగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ సుజాత.




కావలి: పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )డిసెంబర్ 22కావలి పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉన్న మండల మహిళా సమైక్య సమావేశం లో (మిల్లెట్స్ చిరుధాన్యాలతో పౌష్టికాహారం తయారు చేయడం గురించి మూడోవరోజు శిక్షణ కార్యక్రమం ఏపిఎంపి. వి. కృష్ణారావు ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారి సౌజన్యంతో డిఆర్డిఏ- వెలుగు వారి సమన్వయంతో కావలి, కందుకూరు, ఉదయగిరి, పరిధిలో ఉన్నటువంటి స్వయం సహాయక సహాయక సంఘాలకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునిక వంటల గురించి వివరించడం జరిగింది. మారుతున్న సమాజం మరియు ఆహారపు అలవాట్లకు అనుగుణంగా చిరుధాన్యాలతో ఆరోగ్యవంతమైన సాంప్రదాయ వంటలే కాకుండా ఆధునిక పద్ధతుల లో అయినటువంటి కేక్స్ బిస్కెట్స్ పిల్లలు తినే స్నాక్స్ లాంటివి చిరుధాన్యాలతో చేసి ముఖ్యంగా మహిళలు చిన్నపిల్లలు మరియు కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి అనేది కాకుండా కమర్షియల్ గా వ్యాపార పరంగా కూడా బల్క్ గా చేసే విషయాల గురించి వివరించడమే కాకుండా చేసి చూపించడం కూడా జరిగింది. అందుకు సంబంధించిన మిషనరీ గురించి కూడా వివరించడం జరిగింది. అనంతరం డిపిఎంఎల్ హెచ్ మధుసూదన్ మాట్లాడుతూ మీరు చేస్తున్న పదార్థాలకు మార్కెటింగ్ అవకాశాలు ఏ విధంగా ఉన్నాయి అనే విషయాల గురించి అదేవిధంగా మీకు అవసరమైన ఫైనాన్షియల్ సపోర్టుని స్వయం సహాయక సంఘాల ద్వారా ఏ కాంపోనెంట్ల ద్వారా అందజేస్తామనేది మీరు చేసే పదార్థాలకి మిషనరీ కొనుగోలు చేసినట్లయితే వాళ్లకి పీఎంఎఫ్ ఎం ఈ కింద సబ్సిడీ రుణాలు కూడా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నాయి అనేది వివరించడం జరిగింది. లైవ్లీహుడ్ ఏపీఎం నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ సంఘ సభ్యులు చాలా లోన్లు తీసుకొని నిత్య అవసరాలకే కాకుండా ఇటువంటి జీవనోపాదుల మీద వెచ్చించి నట్లయితే కుటుంబ ఆదాయాలు పెరిగి కుటుంబ సభ్యుల ఆరోగ్యం కూడా బాగుంటుంది %ఽ% సుస్థిరత స్థాయికి చేరుకుంటారు కాబట్టి దీన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు తెరిసా కమ్యూనిటీ కోఆర్డినేటర్లు ఎస్కే రసుల్, బి.ప్రసాద్, ఎస్.చిరంజీవి, ఎస్.శివయ్య, ఎన్.మాల్యాద్రి ఆకౌంటెంట్ ఎస్ నిర్మల, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## గణిత శాస్త్ర పితామహుడు' శ్రీ శ్రీనివాస రామానుజన్ కి ఘన నివాళి'



కావలి: పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )డిసెంబర్ 22:కావలి రూరల్ మండల పరిధిలోని సర్వాయిపాలెం జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయులు తోట. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం గణిత శాస్త్ర పితామహుడు' శ్రీ శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ పాఠశాల గణిత ఉపాధ్యాయులు పి. రమేష్, పి. శివరామయ్య, డి. సుబ్బారావులు మాట్లాడుతూ రామానుజన్ తన 32 ఏళ్ల స్వల్ప కాలంలోనే ఆయన ప్రపంచానికి 3900 సిద్ధాంతాలను అందించారని, "రామానుజన్ నెంబర్ 1729" ను కనుగొనడం గణితశాస్త్ర చరిత్రలోనే ఒక సువర్ణాధ్యాయం అన్నారు. చాలామంది విద్యార్థులు గణితం అంటే భయపడతారు, కానీ నిజానికి గణితం అనేది కేవలం పుస్తకాల్లో ఉండే సంఖ్యలు మాత్రమే కాదు, ఉదయం లేచిన దగ్గర నుండి రాత్రి పడుకునే వరకు ప్రతి అడుగులోనూ గణితం ఉందన్నారు. రామానుజన్ జీవితం ఒక విషయాన్ని నేర్పిస్తుందని అదేమంటే 'వనరులు లేకపోయినా పట్టుదల ఉంటే ప్రపంచం గర్వించే స్థాయికి ఎదగవచ్చు' అన్నారు. గణితమును భయంతో కాకుండా ఇష్టంతో నేర్చుకున్నపుడే మనం రామానుజన్ కి నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### ఏపీ ఆర్ ఎస్ ఏ శ్రీకాళహస్తి డివిజన్
## యూనిట్ సంయుక్త కార్యదర్శిగా నియామకమైన బి. నారాయణస్వామి



తొట్టంబేడు , పెన్ పవర్ , డిసెంబర్ 22 :ఏపీ ఆర్ ఎస్ ఏ శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో తొట్టంబేడు మండల రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ సహా యకులుగా పనిచేస్తున్న బి. నారాయణస్వామి ని సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా తాము ముందుండి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. తమకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యాలయంలోని తమతోటి అధికారులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తొట్టంబేడు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు నారాయణస్వామికి దృశ్యాలువ కప్పి, పూలమాలవేసి ఘనంగా సత్కరించారు.

## వితంతువులకు దుస్తులు పంపిణీ



భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్, 22: భట్టిప్రోలు మండలములో పెద పులివర్రు సచివాలయం పరిధిలోని అక్కవారిపాలెం గ్రామములో గల పెంతుకొస్తు చర్చి పాస్టర్ గోపి అధ్యక్షతన సోమవారం సెమి క్రిస్మస్ జరిపారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు ఎంపీడీవో ఎస్ వెంకటరమణ, ఎంపీపీ రావూరి వెంకట లలితా మల్లేశ్వరరావు హాజరయ్యారు. సెమి క్రిస్టమస్ సందర్భంగా మందిరములోని 30 మంది వితంతువులకు నూతన వస్త్రాలను ఎంపీడీవో ఎస్ వెంకటరమణ చేతుల మీదగా అందజేశారు. సంఘస్థులు వారికి కృతజ్ఞలు తెలియజేసారు.

## విద్యార్థుల భవిష్యత్ పై అవగాహన కార్యక్రమం




పెన్ పవర్ కారంపూడి వెంకటేష్: ౨22 పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో బ్రహ్మనాయుడు పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారంవిద్యార్థులకు భవిష్యత్తులో కెరియర్ పై అవగాహన అనేది చాలా ముఖ్యమని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ శివ శేషి రెడ్డి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారు ఎంచుకున్న వృత్తులకు తగిన వేషధారణను ధరించి వృత్తి ధర్మం గురించి చాలా చక్కగా వివరించారు. వారు తయారు చేసిన చార్ట్స్ ను ప్రదర్శించారు . తోటి విద్యార్థిని విద్యార్థులకు కెరియర్ గురించి ఒక మంచి అవగాహనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను ఉపాధ్యాయులందరూ అభినందించారు. భవిష్యత్తులో ఇంకా ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు జరిపి విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్స్ జి వంశీ కుమార్, జి శ్రీను బాబు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### సొంత చిన్నాన్న భార్య భూమికే
## దిక్కు లేదు.ఇక సామాన్యుడి పరిస్థితి ఏంటి?



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 22.పులివెందులలో వైఎస్ వివేకానందరెడ్డి భార్య సౌభాగ్యమ్మ పేరు మీద ఉన్న 7.03 ఎకరాల భూమిని కూడా వదలకుండా, అక్రమంగా ఇతరుల పేరిట మార్చిన వైనం చూస్తుంటే జగన్మోహన్ రెడ్డి పాలనలో భూములకు ఎంత 'భద్రత' ఉందో అర్థమవుతోంది.సొంత చిన్నమ్మనే వదలని వైనం సొంత బాబాయ్ భార్య అని కూడా చూడకుండా, అధికార బలంతో వెబ్‌ల్యాండ్‌లో రికార్డులు మార్చేసి భూమిని కాజేయడంమాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్షసాధింపు రాజకీయాలకు పరాకాష్ఠ.?ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అసలు రంగు: ప్రజల భూములను కొల్లగొట్టడానికే గత ప్రభుత్వం ఆ చట్టాన్ని తెచ్చిందని ఈ ఉదాహరణే నిరూపిస్తోంది. తహసీల్దార్ల ద్వారా అడ్డగోలుగా రికార్డులు మార్పించి, భూదందాలకు పాల్పడ్డారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడఅధికార దుర్వినియోగం: 2020 నుండి 2024 వరకు పులివెందులలో పని చేసిన తహసీల్దార్ మాధవ కృష్ణారెడ్డి ద్వారా ఈ అక్రమాలు జరిగినట్లు తేలింది. సాక్షాత్తూ వివేకా కుటుంబానికే రక్షణ లేకపోతే, సామాన్య రైతుల పరిస్థితి ఏంటి? మనకూటమి ప్రభుత్వమే రక్షణ: భూములకు భద్రత ఉండాలన్నా, రికార్డులు పారదర్శకంగా ఉండాలన్నా కూటమి ప్రభుత్వమే ఉండాలి. జగన్మోహన్ రెడ్డి చేతిలో అధికారం ఉంటే అది కేవలం అక్రమాలు, కబ్జాలకే మార్గం.నేడు వివేకా కుటుంబం.రేపు మీ కుటుంబం కావచ్చుభూములకు భద్రత ఉండాలన్నా, సామాన్యుడి ఆస్తికి రక్షణ ఉండాలన్నా.. అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన ఆ గత పాలన మళ్ళీ రాకూడదు. పారదర్శకమైన, జవాబుదారీతనం ఉన్న కూటమి ప్రభుత్వమే మన భూములకు అసలైన శ్రీరామరక్ష

## చేజర్ల కు అభినందనలు తెలియచేసిన టిడిపి నేతలు.



నెల్లూరు :పెన్ పవర్ -డిసెంబర్ 22:తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు,జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆశీస్సులు తో నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా 5వ సారి నియమితులైన టీడీపీ నాయకులు చేజర్ల వెంకటేశ్వర రెడ్డి ని సోమవారం నెల్లూరు లోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నేతలు కలిసి శాలువా తో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర పార్టీ కార్యదర్శి జన్ని రమణయ్య, జిల్లా మత్స్యసహకార సంఘం అధ్యక్షులు పాల్ శెట్టి, తెలుగుదేశం పార్టీమీడియా కో ఆర్డినేటర్ జలదంకి సుధాకర్, అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్, బ్యూటిఫికేషన్ రాష్ట్ర డైరెక్టర్ కనపర్తి గంగాధర్,పార్టీ నాయకులు అస్లాం, శైలంద్ర బాబు, పమజుల ప్రదీప్, రవి,, మురళి, మస్తానయ్య, టిడిపి రజక సంఘం నాయకులు అంకయ్య, మత్స్యకార నేత పరదేశీ రఘురామయ్య తదితరులు పాల్గొన్నా


# పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**నిర్ణీత సమయంలో ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తున్నాం**
**పల్నాడు జిల్లా క్రైమ్ అదనపు ఎస్పీ చి. లక్ష్మీపతి**



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 22: పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా క్రైమ్ అదనపు ఎస్పీ చి. లక్ష్మీ పతి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన ప్రతి ఫిర్యాదును నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక సమస్యలు, కుటుంబ వివాదాలు, మోసాలు, బెదిరింపులు, అక్రమ ఆక్రమణలు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 84 ఫిర్యాదులు అందయన్నారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులకు పరిష్కార నిమిత్తం పంపించడం జరిగింద న్నారు మహిళలు, వృద్ధులకు సంబంధించిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో విచారణను వేగవంతం చేసి చట్ట ప్రకారం న్యాయం చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. సత్తెనపల్లి మండలం కట్టమూరు గ్రామానికి చెందిన ఒక మహిళ ఆర్థిక అవసరాల నిమిత్తం మొబైల్ ఫోన్ ద్వారా ఒక ఆన్‌లైన్ రుణ యాప్‌ను వినియోగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. ఆధార్, పాన్ వివరాలు, ఫోటోలు పంపిన అనంతరం తక్కువ మొత్తాన్ని జమ చేసి, అధిక వడ్డీలు వసూలు చేయడంతో పాటు, వ్యక్తిగత ఫోటోలు బహిర్గతం చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ విషయమై సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ ని కోరారు. పిడుగురాళ్ల మండలం కరాలపాడు గ్రామానికి చెందిన ఒక ఆటో డ్రైవర్, ఆటో కొనుగోలు కోసం ఫైనాన్స్ సంస్థ నుంచి తీసుకున్న రుణానికి సంబంధించి అధిక వడ్డీలు వసూలు చేస్తూ, పూర్తిగా రుణం చెల్లించినప్పటికీ అదనపు మొత్తాలు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని ఫిర్యాదు చేశారన్నారు. ఈ వ్యవహారంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అమరావతి మండలం జూపూడి గ్రామానికి చెందిన ఒక వృద్ధ మహిళ తన కుమారుడు, కోడలు తరచూ మాటలతో హింసిస్తూ, దాడులు చేస్తూ ప్రాణహానీ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారన్నారు. ఈ విషయమై తగిన రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరారు. మాచవరం మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి తన ఇంటి పట్టాను అప్పుగా తాకట్టు పెట్టిన అనంతరం అప్పు పూర్తిగా చెల్లించినా పట్టా తిరిగి ఇవ్వకుండా వేధిస్తున్నారని, కుటుంబ సభ్యుల పేర్లతో సంబంధం లేని బాకీలను చూపిస్తూ బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేశారన్నారు. ఈ విషయంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు ఫిర్యాదులు రాసిపెట్టడంలో పోలీస్ సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రైమ్ అదనపు ఎస్పీ చి. లక్ష్మీపతి తో పాటు నరసరావుపేట మహిళా పోలీస్ స్టేషన్ పరిశీలకురాలు సుభాషిణి పాల్గొన్నారు


# 30 ఏళ్లు ముందుకు కాదు.. నేరుగా రాతియుగానికే : ప్రత్తిపాటి



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 22 : చిలకలూరిపేట: జగన్ మళ్లీ వస్తే అన్న అలోచన సజ్జలకు చెప్పడానికి ఇంపుగా ఉన్నా.. రాష్ట్ర ప్రజలకు మాత్రం వెన్నులో నుంచి జలదరింపు, దేశానికి యావగింపుగా ఉంది. అసలు ఆ ఊహే రాష్ట్రప్రజలతో పాటు భారతీయులకే భయంకరంగా ఉంది. కారణం జాతీయ, అంతర్జాతీయ స్థాయికి పాకిన జగన్ నేరచరిత్రే.. ఆర్థిక విధ్వంసమేఅధికారంలో ఉన్నప్పుడు అనుకూలంగా సన్నాయినొక్కులు నొక్కిన సజ్జల.... ఇప్పుడేమో దింపుడు కళ్లం గిమ్మిక్కులు ప్లే చేస్తున్నాడు. 5 ఏళ్లలో 15-20 ఏళ్ల అభివృద్ధి జరిగిందని చెబుతున్న అది ఎక్కడుందో, ఎలా ఉందో ప్రజలకు చెప్పాలి. ఆ అభివృద్ధి వైసీపీశ్రేణులకు.. తనకు.. తనకుటుంబానికా అనేది కూడా స్పష్టత ఇవ్వాలి. మరోసారి అధికారమిస్తే 30 ఏళ్లు ముందుకు కాదు.. నేరుగా రాతియుగానికేనని ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ వాస్తవం సజ్జలకు, వైసీపీనేతలకు ఇంకా అర్థం కాకపోవడం బాధాకరంప్రజలపై పన్నుల భారం.. అవినీతి, దోపిడీల స్వైరవిహార5 కోట్ల ప్రజల్ని ఐదేళ్లలో మరణం అంచులవరకు తీసుకెళ్లిన అసుర పాలన జగన్ ది. ఒక్క ఛాన్స్ కే అమరావతి అడవిగా మారితే, పోలవరం గోదారి పాలైంది. సంక్షేమం, అభివృద్ధి నేతిబీరలో నెయ్యి చందంగా మారాయి. ప్రజలపై పన్నుల భారం... అవినీతి..దోపిడీల స్వైరవిహారమే మిగిలింది. అత్యాచారాలు.. రైతుఆత్మహత్యల్లో ఏపీది అగ్రస్థానం.. పారిశ్రామిక ప్రగతిలో ప్రజలకు మిగిలింది భరించలేని అవమానభారం. విద్య, వైద్య, వ్యవసాయ రంగాల ప్రగతి సున్నా.. రాష్ట్రం ఇమేజ్ డ్యామేజ్ లో మాత్రం దేశానికే మిన్నగా నిలిచిన దౌర్భాగ్యపు పాలన జగన్ ది. హానికారక మద్యం, గంజాయి..మాదకద్రవ్యాలు అంగడి సరుకుగా మారి... ప్రజల ప్రాణాలు గాల్లోకలుస్తుంటే..జగన్ ఖజానా నిండగా....వైసీపీనేతలకు నిత్యంపండుగ. ప్రభుత్వ.. ప్రైవేట్ భూములు, ఇసుక, గ్రావెల్, క్వార్జ్, సహా రాష్ట్ర ఖనిజసంపద లూఠీ... ప్రజల్ని చేశారు, అప్పులు, వడ్డీల చెల్లింపులో మేటిగా నిలిపారు జగన్ అండ్ కో." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు

# దోమలపై సమరం ప్రారంభించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలి.

**పురపాలకుల కు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ డిమాండ్.**



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 22 : చిలకలూరిపేట: పురపాలక సంఘ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కాలువలలో స్తంభించి పోయిన మురుగు నీరు కారణంగా ప్రతి కాలువ దోమలకు నిలయంగా మారి ప్రజలను హింసిస్తూ తీవ్ర అనారోగ్యం పాలవడానికి కారణం అవుతున్నందున తక్షణమే పురపాలకులు స్పందించి దోమలపై సమరంకార్యక్రమాన్ని ప్రారంభించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ డిమాండ్ చేశారు. కాలువల పరిశుభ్రత కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కాలు వలలో మురుగునీరు ఎక్కడ నిలువ ఉండకుండా ప్రవహించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.మురుగునీటి పారుదల సౌకర్యా నికి ఆటంకం కల్పించే వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలు జ్వరాలు, జలుబు, దగ్గు వంటిఅనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారితో కిటకిటలాడుతున్నాయని పేదలు మధ్య తరగతి వారు అనారోగ్యం కార ణంగా తట్టుకోలేని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదనతో అన్నారు. ఈ పరిస్థితుల్లో పేదవాడి ఆరోగ్యానికి భద్రత కల్పించవలసిన పాలకులు తక్షణమే స్పందించి దోమల నిర్మూలనకు చేపట్ట వలసిన కార్యక్రమాన్ని అన్ని రాజకీయ పక్షాలు, వ్యాపార సంఘాలు, ప్రజా సంఘాల తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు,సలహాలు, సహకారం తీసుకోవాలని పురపాలకుల కు విజ్ఞప్తి చేశారు. దోమలపై సమరం కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా చిలకలూరిపేట పురపాలక సంఘం రాష్ట్ర పురపాలక సంఘాలకు ఆదర్శప్రాయంగా నిలిచే విధంగావ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు

# మండల స్థాయి ఎస్‌పిఎల్‌ఎల్ బి పోటీలు



భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్, 22:భట్టిప్రోలు మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి ఎస్ పి ఈ ఎల్ ఎల్ బి పోటీలు సోమవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.విజేతలు గాతమ్మన మల్లికార్జున రావు ఉన్నత పాఠశాలకు చెందిన షేక్ సమీరా(6 వ తరగతి),తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలకు చెందిన కెమమత(ఏడవ తరగతి),అదే పాఠశాలకు చెందిన కె హర్షిత 8వతరగతి),మరియుఅదే పాఠశాలకు చెందిన హర్షియా(9వ తరగతి)డి యామినీలత (పదవ తరగతి) విజేతలుగా నిలిచారు. కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు చందలూరి రామ కోటేశ్వర రావు,, భట్టిప్రోలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు జీవి.సుబ్బారావు,పెదపులివర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది,మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.విజేతలను మండల విద్యాశాఖ అధికారి ఎన్ దేవరాజ్ అభినందించారు

## నిర్మాణరంగంలో ఇంజనీర్లదే కీలకం




పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 22:బాపట్ల: నిర్మాణ రంగంలో ఇంజనీర్లదే కీలక ప్రాధాన్యత అని క్లేసా ఏపీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి అన్నారు.క్లసా బాపట్ల జిల్లా యూనియన్ సమావేశాన్ని బాపట్ల పట్టణంలో నిర్వహించారు.ముందుగా ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణరంగంలో అనుమతుల కోసం ఇంజనీర్లు పోషించే పాత్ర ఎంతో విలువైనదని అటువంటి వారికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఇప్పటికే అనేక సమస్యలను మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి, డిటిసిపి దృష్టికి తీసుకువెళ్లగా కొన్ని పరిష్కారం అయ్యాయని,మరికొన్ని పరిష్కారం అవ్వాల్సి ఉందన్నారు. క్లేసా యూనియన్ స్థాపించిన ఆరు నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం వద్ద ప్రత్యేక గుర్తింపు వచ్చిందని ఈ యూనియన్ లో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడికి ఎటువంటి సమస్యలు ఇబ్బందులు ఎదురైనా క్లెస్సా యూనియన్ అండగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుందర్ రాజు, కార్యదర్శి మూర్తి, బాపట్ల జిల్లా నాయకులు,హనుమంతరావు, విశ్వనాథ్,సుబ్బరాయుడు,రోశయ్య, శ్రీకాంత్, భాష, షణ్ముఖ, సుబ్బారావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు

## గుంటూరు జిల్లా వ్యాప్తంగా నాకాబందీ నిర్వహించిన పోలీస్ అధికారులు...



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 22.గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు, గుంటూరు జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాలలో పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో నిన్న రాత్రి(21.12.2025) విస్తృతంగా నాకాబందీ" నిర్వహించారు.దీనిలో బాగంగా 603 కేసులు నమోదు చేసి, రూ.4,27,832/- జరిమానా విధించారు.అదే విధంగా 31 అనుమానిత వాహనాలను సీజ్ చేశారఈ నాకాబందీ కార్యక్రమంలో భాగంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేయడంతో పాటు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు, అక్రమ ఆయుధాల తరలింపు వంటి ఇతర నేరాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారనాకాబందీ సమయంలో అనుమానిత వ్యక్తులు మరియు అనుమానాస్పద వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ వంటి ధ్రువ పత్రాలను పరిశీలించారు. అదేవిధంగా వాహనదారులు ప్రయాణిస్తున్న మార్గం, ప్రయాణ ఉద్దేశ్యం, గమ్యస్థానం గురించి ఆరా తీసి అవసరమైన చోట్ల హెచ్చరికలు జారీ చేయడం, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగింగుంటూరు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి సంబంధించి ఈ నాకాబంధి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ ప్రక్రియను రాబోయే రోజుల్లో కూడా నిర్వహించి, ఇలాంటి తనిఖీలు మరింత కఠినంగా కొనసాగిస్తామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని గుంటూరు జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారఈ నాకాబంధి కార్యక్రమంలో డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ లేని వారు, వాహన ధ్రువ పత్రాలు లేని వారిపై పోలీస్ అధికారులు 603 కేసులు నమోదు చేసి, రూ.4,27,832/- జరిమానా విధించారు.అదే విధంగా 31 అనుమానిత వాహనాలను సీజ్ చేశారు. పెదనందిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 131 క్వార్టర్ బాటిళ్ల మద్యం సీసాలను సీజ్ చేసి, వాటిని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని,పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది

## అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా.**




కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )డిసెంబర్ 22కావలి పట్టణంలో నివసించే అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి గట్టి ఇళ్ళు కట్టించి ఇవ్వాలని కోరుతూ సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డిఓ సన్నీ వంశీకృష్ణ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు మాట్లాడుతూ పట్టణంలో చాలామంది పేదలు ఉన్నారని ఇళ్ల స్థలాలు లేక బాడుగ ఇళ్లలో నివాసాలు ఉంటూ కూలి పనులు, చేతివృత్తులు, బేల్దారి పనులు చేసుకుని ఏ రోజుకు ఆరోజు కుటుంబాలు పోషించుకుంటున్న నిరుపేదలని అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి గట్టిళ్ళు కట్టిస్తామని ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల అప్పుడు చెప్పిందని అధికారంలోకి వచ్చి 18 నెలల అయినప్పటికీ పేదవారికి ఒక్క సెంటు ఇంటి స్థలం కూడా ఇప్పటికి ఇవ్వలేదని అన్నారు. పరిశ్రమలకి పెట్టుబడిదారులకు వేల ఎకరాలను కట్టబెడుతుందని పేదవాళ్లకు మాత్రం ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనపడటం లేదని ఎన్నికల వాగ్దానాలు అన్నిటిని ఈ ప్రభుత్వం అమలు చేయాలని ప్రతి పేదవాడికి ప్రభుత్వం చెప్పినట్లుగా రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి గట్టి ఇల్లు కట్టించాలని ప్రతి కాలనీ నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ పట్టణంలో టిట్కో అపార్ట్మెంట్ ఇల్లు ఇంకా వందలాది మంది లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వాల్సి ఉందని రకరకాల కారణాలు చూపి పేదలను అధికారులు తిప్పుకుంటున్నారని ఆ ఇళ్ల కు చుట్టూ రక్షణ గోడ లేదని వర్షాలు కురిసినప్పుడు ఇళ్ల చుట్టూ నీళ్ళు నిండి అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు తిరగలేని పరిస్థితి ఉంటుందని కనీస వసతులు కూడా సక్రమంగా లేవని దీనివలన అక్కడ నివాసముంటున్న ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతేకాకుండా జగనన్న ఇల్లు సుమారు 7000 వచ్చాయని వీటిలో కొన్ని ఇల్లు పూర్తి అవ్వాలని చాలా ఇల్లు రకరకాల దశలో నిర్మాణాలు ఆగిపోయి ఉన్నాయని కొన్ని స్థలాలగానే ఉన్నాయని దీని వలన అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు రానందున సొంత ఇంటి కొరకు పేదలు ఎదురు చూస్తున్నారని ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ పేదల్లో సొంత ఇంటి కళ కళగానే మిగిలిపోతుందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అర్హులైన పేదలకు ఇంటి స్థలం ఇచ్చి గట్టి ఇల్లు కట్టించాలని జగనన్న ఇళ్ళను త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు ఇవ్వాల్సి ఉన్న టిట్కో అపార్ట్మెంట్ ఇళ్లను పూర్తిగా లబ్ధిదారులకు అప్పగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇళ్లస్థలాలు, ప్రజల సమస్యలు పరిష్కారం కొరకు సిపిఎం పార్టీ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వై కృష్ణమోహన్, బి కృష్ణయ్య, జి మధు సిఐటియు నాయకులు పి తిరుపాలు ప్రజా సంఘాల నాయకులు ఎం రమణయ్య, పి మధు, ఎస్కే అమీర్ భాష మహిళా నాయకులు ఎం శైలజ, సిహెచ్ సుశీల, ఎస్కే షబీర తో పాటు ప్రజలు పాల్గొన్నారు

## పందెం కోళ్ల ముందు రాజకీయాలు లైట్



**ఏలూరు, డిసెంబర్ 22, పెన్ పవర్:** సంక్రాంతి పండుగకు ఇంకా సుమారు 25 రోజుల సమయం మాత్రమే ఉంది. ఈలోపే ఉభయ గోదావరి జిల్లాలు మరోసారి పందెం కోళ్ల హడావుడితో ఊగిపోతున్నాయి. గ్రామాల నుంచి పట్టణాల వరకూ ఎక్కడ చూసినా బరుల ఏర్పాట్లు, గిరులు గీయడం, వాటాల చర్చలు జోరుగా సాగుతున్నాయి. కోళ్ల కూకలు వినిపించకముందే రాజకీయ నాయకుల అడుగుల శబ్దాలు ఎక్కువయ్యాయి. జిల్లాకు ఇద్దరు చొప్పున కీలక నాయకులు ఆధిపత్యం కోసం ముందుకు వస్తుండటం ఈసారి ప్రత్యేకంగా కనిపిస్తోంది.గతంలో ఇది సాధారణ సంప్రదాయంగా జరిగిపోయేది. కానీ ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. కారణం , ఈసారి పార్టీలు, రాజకీయ భేదాలు అన్నీ పక్కనపెట్టి అందరూ కలిసిపోయారు. తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రమే కాదు, ఇతర పార్టీలతో సంబంధం ఉన్నవారు కూడా ఒకే వేదికపై కనిపిస్తున్నారు. కోడి పందేల విషయంలో రాజకీయాలు అడ్డురావద్దనే ఉద్దేశంతో అందరూ కలిసి నిర్ణయాలు తీసుకుంటున్నారు.ఇంతవరకూ ఉభయ గోదావరి జిల్లాలకే పరిమితమైన ఈ సంప్రదాయం ఇప్పుడు కృష్ణా జిల్లా, గుంటూరు జిల్లా, నెల్లూరు జిల్లా వరకూ విస్తరించింది. అక్కడ కూడా భారీ స్థాయిలో బరులు సిద్ధమవుతున్నాయి. గ్రామాల మధ్య పోటీలు, నాయకుల మధ్య సమన్వయంతో ఈసారి మరింత పకడ్బందీగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్న మాట వినిపిస్తోంది. సంప్రదాయ పండుగలకు రాజకీయ రంగు పులుమకూడదని నేరుగా చెప్పుకుంటూ, అందరూ కలివిడిగా ముందుకు సాగుతున్నారు.చిత్రమైన విషయం ఏంటంటే, ఒక పార్టీకి చెందిన నేతలు మరో పార్టీ నాయకుల నుంచి పెట్టుబడులు తీసుకోవడం బహిరంగ రహస్యంగా మారింది. టీడీపీ నేతలు వైసీపీ నాయకుల దగ్గర నుంచి, వైసీపీ నాయకులు ఇతర పార్టీల వారితో కలిసి వాటాలు పెట్టుకుంటున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఎవరికెవరికీ ఏ బరులు కావాలన్నది కూడా ముందుగానే ఖరారు చేసుకున్నారని తెలుస్తోంది. రెండు రోజుల క్రితం పశ్చిమ గోదావరి జిల్లాలోని ఓ నియోజకవర్గంలో పెద్ద సమావేశం పెట్టి, జిల్లా మొత్తం మీద బరుల నిర్వహణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారన్న సమాచారం ఉంది.ఇలా అందరూ కలిసిపోవడానికి మరో కారణం కూడా ఉందని చెబుతున్నారు. అనవసర రచ్చలు, పోలీసులకు సమాచారం ఇవ్వడం, మీడియాకు లీకులు, న్యాయపోరాటాలు వంటి సమస్యలు రాకుండా ఉండాలన్నదే అసలు ఉద్దేశం. చిన్న మొత్తాన్ని పెట్టి పెద్ద లాభాలు పొందాలన్న ఆలోచనతో అందరూ ఒకే దారిలో నడవాలని నిర్ణయించుకున్నారట. గుంటూరుకు చెందిన ఓ మాజీ ఎంపీ పశ్చిమంలో బరులను లీజుకు తీసుకున్నారని, నెల్లూరుకు చెందిన ఓ వైసీపీ నాయకుడు గుడివాడ ప్రాంతంలో ఏర్పాట్లు చేస్తున్నారన్న మాటలు వినిపిస్తున్నాయి. ఇలా రాజకీయాలకతీతంగా సాగుతున్న ఈ కలయిక, అభివృద్ధి విషయాల్లోనూ కనిపిస్తే బాగుంటుందన్న విమర్శ వినిపిస్తోంది

## ఖాదీ, ఖాకీ వార్...

**ఏలూరు, డిసెంబర్ 22, పెన్ పవర్:** ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, మాజీ ఏసీబీ చీఫ్, ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ మధ్య నెలకొన్న వివాదం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. గత ప్రభుత్వ హయాంలో రఘురామ కృష్ణరాజు అరెస్టు, కస్టడీలో చిత్రహింసల ఆరోపణల నేపథ్యంలో మొదలైన ఈ వివాదం, ఇప్పుడు డిప్యూటీ స్పీకర్ పదవి చుట్టూ తిరుగుతోంది. ఒక సిట్టింగ్ ఐపీఎస్ అధికారి, రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తిపై బహిరంగంగా విమర్శలు చేయడం, ఆయనకు శిక్ష పడటం ఖాయమని జోస్యం చెప్పడం సర్వీస్ రూల్స్ ఉల్లంఘన కిందకు వస్తుందా? అనే చర్చకు దారితీసిందికొన్ని రోజుల కిందట రఘురామ కృష్ణరాజుపై ఓ పోస్ట్ పెట్టిన పీవీ సునీల్ కుమార్, ఇవాళ ఏకంగా ఓ వీడియో విడుదల చేశారు. ఇందులో అనేక సంచలన వ్యాఖ్యలు చేశారు. బ్యాంకులను మోసం చేసిన కేసులో రఘురామ కృష్ణరాజుపై విచారణ జరుగుతోందని, ఈ కేసులో ఆయనకు యావజ్జీవ కారాగార శిక్ష పడటం ఖాయమని సునీల్ కుమార్ సోషల్ మీడియా వేదికగా జోస్యం చెప్పారు. ఒకవేళ పదవిలో ఉండగా ఆయన జైలుకు వెళ్తే అది రాష్ట్ర పరువుకు భంగమని, అందుకే వెంటనే ఆయన్ను డిప్యూటీ స్పీకర్ పదవి నుంచి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా, తాను కూడా ఎస్‌బీఐ ఖాతాదారుడినే కాబట్టి, ఈ బ్యాంకు మోసం కేసులో ఒక బాధితుడిగా 'ఇంప్లీడ్' అవుతానని ప్రకటించడం సంచలనం సృష్టించింది.ఒక ఐపీఎస్ అధికారిగా ఉంటూ, క్రియాశీల రాజకీయాల్లో ఉన్న వ్యక్తులపై లేదా రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వారిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం, 1968కు విరుద్ధమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఐపీఎస్ అధికారులు రాజకీయ అంశాలపై బహిరంగంగా స్పందించకూడదు. అసెంబ్లీ ద్వారా ఎంపికైన డిప్యూటీ స్పీకర్‌ను తొలగించాలని కోరడం పరోక్షంగా ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేయడమే అవుతుంది. గతంలో రఘురామ వేసిన కేసుల వల్ల సునీల్ కుమార్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు దానికి ప్రతీకారం తీర్చుకునే క్రమంలోనే ఆయన సర్వీస్ రూల్స్‌ను కూడా పక్కన పెట్టి మాట్లాడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయివైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో సీఐడీ చీఫ్‌గా ఉన్న సమయంలో రఘురామను అరెస్టు చేసినప్పుడు, సునీల్ కుమార్ అత్యుత్సాహం ప్రదర్శించారనే ఆరోపణలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రఘురామ ఫిర్యాదు మేరకు సునీల్ కుమార్‌పై కేసులు కూడా నమోదయ్యాయి. ఈ నేపథ్యంలోనే "నేను రాష్ట్రం కోసమే మాట్లాడుతున్నాను" అని ఆయన ఇస్తున్న క్లారిటీని విశ్లేషకులు ఒక డిఫెన్స్ మెకానిజంగా చూస్తున్నారు.పీవీ సునీల్ కుమార్ వ్యాఖ్యలపై ప్రభుత్వం సీరియస్ అయ్యే అవకాశం ఉంది. సర్వీస్ నిబంధనలను అతిక్రమించినందుకు నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. విచారణలో ఉన్న కేసుల గురించి ముందే తీర్పును ప్రకటించడం, యావజ్జీవ శిక్ష పడుతుందని చెప్పడం న్యాయవ్యవస్థను కించపరచడమే అవుతుందనే వాదన కూడా ఉంది.ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమే కానీ, బాధ్యతాయుతమైన ఖాకీ దుస్తుల్లో ఉండి శాసనసభ గౌరవాన్ని ప్రశ్నించడం ఏ మేరకు సమంజసమనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. రఘురామపై ఉన్న కేసులు న్యాయస్థానాల్లో తేలాల్సి ఉండగా, ముందే వీధి పోరాటానికి దిగడం సునీల్ కుమార్ వృత్తిగత భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

## ఇక యోగి ట్రీట్మెంటే సొల్యూషనా..

**విజయవాడ, డిసెంబర్ 22, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. భారీ మెజారిటీతో కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టింది. అయితే, అధికారం కోల్పోయిన వైసీపీ మాత్రం ప్రతిపక్ష హోదా లేకపోయినా ప్రభుత్వంపై నిత్యం విమర్శలు గుప్పిస్తూనే ఉంది. ఈ క్రమంలో కూటమి నేతలు ఇస్తున్న కౌంటర్ల తీరు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ రాజకీయ అనుభవంతో సాధారణంగా సంయమనం పాటిస్తుంటారు. కానీ, గత ప్రభుత్వ హయాంలో ఎదురైన చేదు అనుభవాల నేపథ్యంలో ఆయన కూడా ఇటీవల ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. "తోక కత్తిరిస్తా", "గుండెల్లో నిద్రపోతా" వంటి డైలాగులు కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతున్నప్పటికీ, విశ్లేషకుల దృష్టిలో ఇవి కేవలం మాటలకే పరిమితమవుతున్నాయనే అభిప్రాయం ఉంది.తాజాగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు మరింత దుమారం రేపాయి. "యూపీలో యోగి ఆదిత్యనాథ్ తరహా ట్రీట్‌మెంట్ ఇస్తాం", "కాళ్లు, చేతులు విరగ్గొడతాం" అని ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. అయితే, సోషల్ మీడియాలో నెటిజన్లు దీనిపై సెటైర్లు వేస్తున్నారు. "చట్టాన్ని అమలు చేసే అధికారం మీ చేతుల్లోనే ఉన్నప్పుడు, వార్నింగ్‌లు ఇవ్వడం ఎందుకు? నేరుగా చర్యలు తీసుకోవచ్చు కదా?" అనేది మెజారిటీ ప్రజల ప్రశ్న.ప్రభుత్వ పెద్దల తీరుపై ప్రజల్లో ప్రధానంగా కొన్ని రకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఏదైనా చర్య తీసుకుంటే అది రాజకీయ కక్షసాధింపుగా ముద్ర పడుతుందనే భయం ప్రభుత్వంలో ఉందా? చట్టపరంగా పక్కా ఆధారాలు సేకరించడంలో జాప్యం జరుగుతోందా? అనే అనుమానం ఉంది. అదే సమయంలో వైసీపీ నేతలతో కూటమిలోని కొందరు కీలక నేతలు కుమ్మక్కు అయ్యారనే ఆరోపణలు సామాన్య ప్రజల్లో బలపడుతున్నాయి. అందుకే ఎంత రెచ్చగొట్టినా గట్టి చర్యలు తీసుకోవడం లేదని కొందరు విమర్శిస్తున్నారు. అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయంలో, కక్షసాధింపు రాజకీయాలకు వెళ్తే పెట్టుబడులు రావేమోనన్న భావనతో చంద్రబాబు ఆచితూచి అడుగులు వేస్తున్నారా? అనే కోణం కూడా ఉంది.ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజం. కానీ, అసత్య ఆరోపణలు, వ్యక్తిత్వ హననం జరుగుతున్నప్పుడు ప్రభుత్వం తన దగ్గర ఉన్న చట్టపరమైన ఆయుధాలను వాడాల్సి ఉంటుంది. వ్యవస్థలను గాడిలో పెట్టడం అంటే కేవలం పాత పథకాల పేర్లు మార్చడం కాదు, తప్పు చేసిన వారిని చట్టం ముందు నిలబెట్టడం కూడా. "అధికారంలో ఉన్న వారు ప్రతిపక్షంలా మాట్లాడకూడదు. చట్టం తన పని తాను చేసుకుపోయేలా ఆదేశాలు ఇవ్వాలి. పదే పదే హెచ్చరికలు జారీ చేయడం వల్ల ప్రభుత్వ బలహీనత బయటపడుతుంది తప్ప, భయం పుట్టదు." అనేది రాజకీయ విశ్లేషకులు చెప్తున్న మాట.కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకం చాలా పెద్దది. వైసీపీ నేతల విమర్శలకు సమాధానం మాటలతో కాకుండా, పారదర్శకమైన విచారణలు, చట్టబద్ధమైన చర్యల ద్వారా చెబితేనే ప్రభుత్వానికి మైలేజ్ పెరుగుతుంది.

# ఔను...వాళ్లిద్దరూ కలిసిపోయారా...





**కడప, డిసెంబర్ 22,పెన్ పవర్:** ఆస్తులు, ఇంకా అనేక రకాల వివాదాలతో కొంతకాలంగా ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటున్నది. రాజకీయంగా షర్మిల జగన్మోహన్ రెడ్డి మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. వైసీపీ సోషల్ మీడియా వింగ్ కూడా షర్మిల మీద రాయడానికి వీలు లేని భాషలో ఆరోపణలు చేస్తున్నారు.జగన్, షర్మిల మధ్య ఆస్తుల వివాదాలు కొనసాగుతున్నాయి.. ఇప్పటికే షర్మిల అనేక సందర్భాలలో జగన్మోహన్ రెడ్డికి నోటీసులు పంపించారు. జగన్ కూడా అదే పని చేశారు. షర్మిల తనయుడి ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరైన జగన్.. పెళ్లికి మాత్రం వెళ్ళలేదు. దీంతో వారిద్దరి మధ్య విభేదాలు మరింత పెరిగిపోయాయి. రెండు మూడు సంవత్సరాలుగా ఈ ఇద్దరి మధ్య ఉన్న దూరం అసలైన వైఎస్సార్ అభిమానులను బాధపెడుతోంది. తప్పు ఎవరిది, కారణం ఏమిటి అన్నది వేరే విషయం అయినా, ఒకప్పుడు కలిసి రాజకీయంగా ప్రయాణించిన అన్నా చెల్లెళ్లు ఇలా విడివిడిగా ఉండటం వారికి నచ్చడం లేదు. ఎప్పటికైనా ఈ కుటుంబం మళ్లీ ఒక్కటవ్వాలని, పరస్పర విభేదాలు పక్కన పెట్టాలని కోరుకునే వారు ఎక్కువగానే ఉన్నారు.సాధారణంగా "నీటి కంటే రక్తం చిక్కన" అనే మాట రాజకీయాల్లో కూడా చాలాసార్లు నిజమైంది. గతంలో తీవ్రంగా విభేదించిన రాజకీయ నేతలు, కుటుంబ సభ్యులు కాలక్రమంలో మళ్లీ కలిసిన సందర్భాలు ఉన్నాయి. ఆ కోణంలో చూస్తే జగన్, షర్మిల కూడా భవిష్యత్తులో కలిసే అవకాశం ఉందని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే అది ఎప్పుడు జరుగుతుందన్నది మాత్రం ఎవరూ స్పష్టంగా చెప్పలేని పరిస్థితి. ఇద్దరూ తమ తమ అభిప్రాయాల్లో గట్టి పట్టుదలతో ఉండటమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. ఇటీవల ఒక యూట్యూబ్ ఇంటర్వ్యూలో కడప జిల్లాకు చెందిన వైసీపీ కీలక నేత, మాజీ ఎమ్మెల్సీ సతీష్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆయన మాట్లాడుతూ జగన్‌కు తన చెల్లెలంటే ప్రత్యేక అభిమానం ఉందని, కుటుంబాన్ని ఎప్పుడూ గొప్పగా భావించే వ్యక్తి అని తెలిపారు. తాను జగన్‌ను దగ్గరగా చూశానని, ఆయన ఎప్పుడూ కావాలని తప్పులు చేసే మనిషి కాదని అన్నారు. తన అనుభవం ప్రకారం జగన్ ఇతరులకు మేలు చేయాలనే ఆలోచనతోనే పనిచేస్తారని వ్యాఖ్యానించారు. అందుకే అన్నా చెల్లెళ్లు మళ్లీ కలిసే అవకాశాన్ని కొట్టిపారేయలేమని ఆయన అభిప్రాయపడ్డారు.ఇదిలా ఉండగా షర్మిల ప్రస్తుతం ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఆమె ప్రధానంగా అధికార కూటమిపైనే విమర్శలు చేస్తూ వస్తున్నారు. జగన్ గురించి కానీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గురించి కానీ ఆమె బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం లేదు. ఒక రాజకీయ పార్టీ నేతగా అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని విమర్శించడం సహజమేనని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. గతంలో వైసీపీపై తీవ్ర విమర్శలు చేసిన షర్మిల ఇప్పుడు వైఖరిలో మార్పు చూపుతున్నారా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.మొత్తంగా చూస్తే, జగన్‌షర్మిల మళ్లీ కలవాలని కోరుకునే భావన రాజకీయాల్లోనూ, ప్రజల్లోనూ ఉంది. అలాంటి పరిణామం జరిగితే అది సానుకూల మార్పుగా భావిస్తారు. ఇది సాధ్యమవుతుందా లేదా అన్నది కాలమే నిర్ణయించాలి. కానీ ఈ అంశం చర్చలో ఉండటం మాత్రం ఆ కుటుంబంపై ఉన్న అభిమానం ఎంత బలంగా ఉందో చెప్పే సంకేతంగా కనిపిస్తోంది.వీరిద్దరి మధ్య ఆగాదాన్ని పూడ్చడానికి చాలామంది ప్రయత్నాలు చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది.. అయితే ఇప్పుడు షర్మిల, జగన్ కలిసిపోయారని కొంతమంది రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. జగన్మోహన్ రెడ్డి జన్మదినం.. ఈ సందర్భంగా సోదరి షర్మిల సోషల్ మీడియా వేదికగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. దీంతో రాజకీయ విశ్లేషకులు వారిద్దరు కలిసిపోయారని ప్రచారం చేస్తున్నారు. జగన్ పుట్టినరోజు కాబట్టి.. పైగా మాజీ ముఖ్యమంత్రి కాబట్టి షర్మిల సోషల్ మీడియా వేదిక శుభాకాంక్షలు తెలియజేశారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. వారిద్దరూ కలిసి పోలేదని.. సోదరుడు కాబట్టి.. అందులోనూ అతడి జన్మదినం కాబట్టి షర్మిల శుభాకాంక్షలు తెలియజేశారని వారు గుర్తు చేస్తున్నారు. మరోవైపు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా సోషల్ మీడియా వేదికగా జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని.. ప్రజాసేవలో నిమగ్నమై ఉండాలని సోషల్ మీడియా వేదికగా పవన్ కళ్యాణ్ కోరారు.. పవన్ కళ్యాణ్, షర్మిల చేసిన ట్వీట్లు ప్రస్తుతం ఏపీ రాజకీయాలలో సంచలనంగా మారాయి.మరోవైపు వైసీపీ నాయకులు ఏపీవ్యాప్తంగా జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. రక్తదానాలు.. రోగులకు ఆహారం పంపిణీ.. దుస్తుల అందజేత వంటి కార్యక్రమాలను చేస్తున్నారు.. ప్రపంచ దేశాలలో ఉన్న వైసిపి నాయకులు కూడా జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. షర్మిల, పవన్ మాత్రమే కాకుండా.. ఇంకా చాలామంది రాజకీయ నాయకులు సోషల్ మీడియా వేదికగా జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు

# రెండో బిడ్డ ఉంటే ప్రభుత్వ ప్రోత్సహాకం



**విజయవాడ, డిసెంబర్ 22, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ లో ఇకపై రెండో శిశువుకు జన్మనిస్తే ప్రోత్సాహకాలు ఇవ్వాలని చంద్రబాబు ప్రభుత్వం యోచిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లో జనాభా తగ్గుతుండటంతో ఈ రకమైన నిర్ణయాన్ని త్వరలోనే చంద్రబాబు తీసుకుంటారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. దేశంలోనే కాదు.. ఏపీలోనూ అందులో దక్షిణాది రాష్ట్రాల్లో గత కొన్నిరోజులుగా జనాభా సంఖ్య తగ్గుతూ వస్తుంది. దీంతో ఏపీ ప్రభుత్వం రెండో బిడ్డను కంటే ప్రోత్సాహకాలు ఇచ్చే యోచనలో ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ లో వృద్ధుల జనాభా పెరగడంతో పాటు సంతానోత్పత్తి రేటు తగ్గుదల ఆందోళన కలిగిస్తుంది.ఇదే విషయాన్ని చంద్రబాబు పదే పదే అనేక బహిరంగ సభల్లో ప్రస్తావిస్తున్నారు. ప్రతి వారు ఇద్దరు లేదా ముగ్గురు సంతానాన్ని కలిగి ఉండాలని చెబుతూ వస్తున్నారు. అయితే పెరుగుతున్న ఖర్చులు, ఆర్థిక భారం దృష్ట్యా చాలా మంది సింగిల్ శిశువుకే పరిమితమవుతున్నారు. దీంతో పాటు సంతాన సాఫల్యత పెంచేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఫెర్టిలిటీ సెంటర్లను కూడా ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంలో ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. జనాభా నియంత్రణ నుంచి జనాభా సుస్థిరత వైపు ప్రభుత్వ పాలసీని మార్చుకుని చంద్రబాబు ఆ దిశగా త్వరలోనే కీలక ప్రకటన చేయనున్నారని తెలిసింది. ఆంధ్రప్రదేశ్‌లో జనాభా సంక్షోభం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది.రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు ఆందోళనకరంగా పడిపోవడంతో, భవిష్యత్తులో తలెత్తే తీవ్ర పరిణామాలను నివారించేందుకు ప్రభుత్వం కీలక చర్యలకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఫ్రాన్స్, హంగేరీ వంటి దేశాల్లో అమలు చేస్తున్న తరహాలో 'రెండో బిడ్డను కనేవారికి' ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఓ అధికారి వెల్లడించారు. ఇటీవల అమరావతిలో జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో ఈ ఆందోళనకరమైన గణాంకాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ బయటపెట్టారు. జాతీయ సగటు 28.4 ఏళ్లతో పోలిస్తే, ఏపీలో సగటు వయసు 32.5 ఏళ్లుగా ఉందని, ఇది రాష్ట్రం వేగంగా వృద్ధాప్యం వైపు వెళ్తోందనడానికి సంకేతమని ఆయన వివరించారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 1.5కు పడిపోయిందని, ఇది సాధారణంగా ఉండాల్సిన 2.1 కంటే చాలా తక్కువని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ. పనిచేయని వయసు జనాభా పెరుగుతోంది. ఇకపై పిల్లల్ని కనేలా కుటుంబాలను ప్రోత్సహించడంపైనే మన దృష్టి పెట్టాలనడం దీనిని సూచిస్తుంది

# ప్రచారంలో నిజమెంత

**విజయవాడ, డిసెంబర్ 22,పెన్ పవర్:** వైసీపీ అధినేత జగన్ అనేక మంది నాయకులను వచ్చే ఎన్నికలలో పక్కన పెట్టేస్తారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా కొడాలి నాని, ఆర్కే రోజా, ఆళ్ల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విడదల రజని ఇలా అనేక మంది నేతలకు ఈ సారి నియోజకవర్గాలను మార్చడమో... లేక పక్కన పెట్టడమో చేస్తారన్న ప్రచారం ఇటీవల కాలంలో ఎక్కువగా వినిపిస్తుంది. చాలా నియోజకవర్గాల్లో జగన్ సీనియర్ నేతలకు ప్రత్యామ్నాయంగా యువ నేతల కోసం చూస్తున్నారని అంటున్నారు. అందులో నిజమెంత అన్నది మాత్రం వైసీపీ నేతలు చెప్పకపోయినా.. 2029 ఎన్నికల్లో మాత్రం జగన్ అలాంటి సాహసం చేయకపోవచ్చన్న అభిప్రాయం మాత్రం బలంగా పార్టీ లోనే వినపడుతుంది. 2024 ఎన్నికల్లోనే మంత్రులను, ముఖ్యమైన నేతలను నియోజకవర్గాలను మార్చి జగన్ చేతులు కాల్చుకున్నారు. ఈసారి కూడా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని నగిరి నియోజకవర్గానికి, ఆళ్ల రామకృష్ణారెడ్డిని సత్తెనపల్లికి, విడదల రజనీని రేపల్లెకు పంపాలని దాదాపు డిసైడ్ అయ్యారన్న ప్రచారం ఉంది. ఇక ఆర్కే రోజాకు ఈసారి ఎక్కడా సీటు ఇవ్వకుండా అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ ఇస్తామన్న హామీ ఇస్తారంటున్నారు.ఇందులో నిజం లేదని చెబుతున్నారు. ఎందుకంటే ఇప్పటికే ఆ యా నియోజకర్గాల్లో ఆ నేతలు విపరీతంగా పార్టీ కోసం పనిచేస్తున్నారు. కొత్త నాయకత్వం వస్తే మళ్లీ రెండు గ్రూపులవుతాయి. అందువల్ల పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుంది. పైగా ఈ నేతల వల్ల పార్టీకి నష్టమేమీ లేదని, అటువంటి వారిని ఎందుకు తప్పిస్తారన్న ప్రశ్న ఎదురవుతుంది.వైసీపీని బద్నాం చేయడానికి కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని, వాటిని నమ్మవద్దంటూ నేతలకు వైఎస్ జగన్ ఇటీవల వారికే స్పష్టత ఇచ్చినట్లు తెలిసింది. నియోజకవర్గాల్లో కష్టపడి పనిచేయాలని, ప్రజాసమస్యలపై స్పందిస్తూ ఆందోళనకు దిగాలని జగన్ వారికి సూచించినట్లు సమాచారం. క్యాడర్ ను కూడా కాపాడుకుంటూ ప్రజల పక్షాన నిలస్తే టిక్కెట్ అదే వస్తుందని జగన్ చెబుతుండటంతో వారికి భరోసా వస్తుందట. పెద్దిరెడ్డినే తీసుకుంటే ఆయన తన నియోజకవర్గమైన పుంగనూరును వదిలపెట్టి బయటకు వచ్చే ప్రసక్తి ఉండదని చెబుతున్నారు. అలాగే కొడాలి నానిని మించిన నేత గుడివాడలో దొరకడం కూడా వైసీపీకి కష్టమే అవుతుందని, అందువల్ల జగన్ ఆ రిస్క్ ఎందుకు తీసుకుంటారన్నది పార్టీ నేతల నుంచి వినిపిస్తున్నటాక్

# తిరుమల కొండకు మరో మణిహారం

**తిరుమల, డిసెంబర్ 22, పెన్ పవర్:** తిరుమల కొండలకు మరో మణిహారంకలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల కొండలకు మరో మణిహారం చేరనుంది. భారత సాంప్రదాయ వైద్యానికి ప్రాణం పోసే ఔషధ మొక్కల సంరక్షణ లక్ష్యంగా తిరుమలలో టీటీడీ రూ.4.25 కోట్లతో దివ్య ఔషధ వనాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అరుదైన, అంతరించిపోతున్న ఔషధ మొక్కలకు నిలయంగా ఉన్న శేషాచలం అడవులకు జీవనాడిగా దివ్య ఔషధ వనాన్ని ఏర్పాటు చేయాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది.ఔషధ మొక్కలను సంరక్షిస్తూ, ప్రజలకు పరిచయం చేయడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ లక్ష్యాలకు దివ్య ఔషధ వనం తోడ్పడనుంది. దక్షిణ భారతదేశంలోనే ఈ తరహాలో రూపొందనున్న ఈ ఔషధ వనం భక్తులు, పరిశోధకులు, విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.టీటీడీ ఏర్పాటు చేయనున్న దివ్య ఔషధ వనంలో దేహ చికిత్స వనం, సుగంధ వనం, ప్రసాద వనం, జీవరాశి వనం, పవిత్ర వనం, పూజా ద్రవ్య వనం, కల్పవృక్ష ధామం, ఔషధ కుండ్, ములికా వనం, ఋతు వనం, విశిష్ట వృక్ష వనం, ఔషధ మొక్కలు వంటి 13 రకాల ప్రత్యేక థీమ్ ఆధారిత విభాగాలు ఏర్పాటు చేయనున్నారు.తిరుమలలోని జీఎన్సీ టోల్ గేట్ కు సమీపంలో దిగువ, ఎగువ ఘాట్ రోడ్లకు మధ్యలో ఉన్న 3.90 ఎకరాల స్థలంలో

ఈ దివ్య ఔషధ వనం అభివృద్ధి చేసేందుకు టీటీడీ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.వచ్చే నెలలో పనులు ప్రారంభించి మొక్కలను పెంచి, భక్తుల సందర్శనకు వీలుగా పార్కింగ్, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి వచ్చే ఏడాది చివరి నాటికి పూర్తిస్థాయిలో ఔషధ వనాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. రూ.4.25 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టుకు టీటీడీ ఆమోదం తెలిపింది

# ప్రపంచ కప్ సమయానికి నేను ఫామ్ అందుకుంటాను



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ కప్ నాటికి తాను ఫామ్ అందుకుంటానని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశాడు. వచ్చే నెల 11 నుంచి న్యూజిలాండ్‌తో భారత్ ఐదు టీ20ల సిరీస్‌లో తలపడనుంది. ఈ విరామ సమయంలో తాను ఫామ్ అందుకోవడంపై దృష్టి సారిస్తానని సూర్యకుమార్ తెలిపాడు. ఇటీవల సూర్యకుమార్ టీ20ల్లో నిరాశపరిచాడు. ఈ ఏడాది అతడు 19 ఇన్నింగ్స్‌లలో 218 పరుగులు మాత్రమే చేశాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో కూడా 34 పరుగులే చేశాడు. మరో రెండు మూడు నెలల్లోనే టీ20 ప్రపంచకప్ ఉండటంతో సూర్యకుమార్ ఫామ్‌లో లేకపోవడం అభిమానులను ఆందోళనకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలో సూర్యకుమార్ మాట్లాడుతూ, ప్రపంచకప్ ముంగిట ఫామ్ అందుకుంటానని అన్నాడు. కొంతకాలంగా తాను ఫామ్‌లో లేనని అంగీకరించాడు. ప్రతి ఒక్కరు తమ కెరీర్‌లో ఇలాంటి దశను ఎదుర్కొని ఉంటారని భావిస్తున్నానని, దీనిని తాను కూడా అధిగమిస్తానని వ్యాఖ్యానించాడు. ఎక్కడ తప్పు జరుగుతోంది, ఏం చేయాలనే విషయం తనకు తెలుసని అన్నాడు. దానిపై పనిచేయడానికి తనకు కొంత సమయం దొరికిందని తెలిపాడు.

# అండర్-19 ఆసియా కప్ ఫైనల్... పాక్ బౌలర్‌కు షూ చూపించి బదులిచ్చిన వైభవ్!

**అండర్-19 ఆసియా కప్ ఫైనల్‌లో వాడీవేడి క్షణాలు**

**వైభవ్ ను స్లెడ్జింగ్ చేసిన పాక్ బౌలర్**

**షూ చూపిస్తూ బదులిచ్చిన వైభవ్**




**హైదరాబాద్ పెన్ పవర్:** అండర్-19 ఆసియా కప్ ఫైనల్‌లో భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పాకిస్థాన్ పేసర్ అలీ రజా రెచ్చగొట్టేలా ప్రవర్తించడంతో, భారత యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ తన షూ వైపు చూపిస్తూ గట్టిగా బదులిచ్చాడు. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ 191 పరుగుల భారీ తేడాతో భారత్‌పై గెలిచి టైటిల్ కైవసం చేసుకుంది. దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీ గ్రౌండ్‌లో డిసెంబర్ 21న జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్, సమీర్ మిన్హాస్ అద్భుత సెంచరీతో (113 బంతుల్లో 172) చెలరేగడంతో 8 వికెట్ల నష్టానికి 347 పరుగుల భారీ స్కోరు సాధించింది. భారత బౌలర్లలో దీపేశ్ దేవేంద్రన్ 3, ఖిలన్ పటేల్ 2 వికెట్లు తీశారు. భారీ లక్ష్య ఛేదనలో, 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 10 బంతుల్లో 3 సిక్సర్లు, 1 ఫోర్‌తో 26 పరుగులు చేశాడు. అయితే, అలీ రజా బౌలింగ్‌లో కీపర్‌కు క్యాచ్ ఇచ్చి నాలుగో ఓవర్‌లో వెనుదిరిగాడు. వైభవ్ అవుటైన తర్వాత అలీ రజా దూకుడుగా ప్రవర్తిస్తూ అతడిని స్లెడ్జింగ్ చేశాడు. దీనికి ఏమాత్రం వెనక్కి తగ్గని వైభవ్, తన షూ వైపు సైగ చేస్తూ ఘాటుగా స్పందించాడు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. అనంతరం భారత బ్యాటింగ్ లైనప్ పాక్ బౌలర్ల ధాటికి కుప్పకూలింది. 26.2 ఓవర్లలో 156 పరుగులకే ఆలౌట్ అయింది. అలీ రజా 4 వికెట్లతో చెలరేగాడు. సమీర్ మిన్హాస్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు లభించాయి. పాకిస్థాన్‌కు ఇది రెండో అండర్-19 ఆసియా కప్ టైటిల్.

# భారత జట్టు యాజమాన్యం పై ప్రశంసలు కురిపించిన హర్భజన్ సింగ్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్ కోసం భారత జట్టులో చేసిన మార్పులపై మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ప్రశంసలు కురిపించాడు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీకి, జట్టు యాజమాన్యానికి 10కి 10 మార్కులు ఇచ్చాడు. రింకూ సింగ్, ఇషాన్ కిషన్‌లను తిరిగి జట్టులోకి తీసుకోవడం, అక్షర్ పటేల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించడం సరైన నిర్ణయాలని కొనియాడాడు. హర్భజన్ మాట్లాడుతూ... "సెలక్షన్ కమిటీకి నేను 10కి 10 మార్కులు ఇస్తాను. శుభ్‌మన్ గిల్‌ను తప్పించడం కఠినమైన నిర్ణయమే అయినా, టీ20లలో అతడి కెరీర్ ముగిసిపోలేదు. జట్టు సమతూకానికే వారు ప్రాధాన్యత ఇచ్చారు. రింకూ సింగ్, ఇషాన్ కిషన్ జట్టులోకి రావడం చాలా సంతోషంగా ఉంది. ఇషాన్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఓపెనర్‌గా వచ్చి వికెట్ కీపింగ్ చేయగల సత్తా ఉన్న ఆటగాడు అవసరం కాబట్టే ఈ మార్పులు చేశారు. ఇది చాలా మంచి నిర్ణయం" అని భజ్జీ విశ్లేషించాడు.

# యాషెస్ ఓటమి చాలా బాధిస్తోంది



**హైదరాబాద్ పెన్ పవర్:** యాషెస్ 2025-26 సిరీస్‌ను ఆస్ట్రేలియా 3-0 తేడాతో కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. అడిలైడ్‌లో జరిగిన మూడో టెస్టులో ఇంగ్లాండ్‌పై 82 పరుగుల తేడాతో ఆసీస్ ఘన విజయం సాధించింది. దీంతో మరో రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే సిరీస్‌ను సొంతం చేసుకుంది. 11 రోజుల్లోనే సిరీస్ తేలిపోవడం గమనార్హం. తమ ఓటమిపై ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ స్పందించాడు. ఈ సిరీస్ ఓటమి చాలా బాధ కలిగిస్తోందన్నాడు. ఈ ఓటమిని ఒప్పుకోవడం కూడా కష్టంగా ఉందని చెప్పాడు. అయితే మిగతా రెండు టెస్టుల్లో కచ్చితంగా నిలకడగా రాణిస్తామన్నాడు. యాషెస్ సిరీస్‌ను ఎలాగైనా కాపాడుకోవాలనే లక్ష్యంతోనే అడిలైడ్‌లో అడుగుపెట్టామని బెన్ స్టోక్స్ అన్నాడు. కానీ తమ కల చెదిరిపోయిందని.. ఈ ఓటమి జట్టులోని ప్రతి ఒక్కరిని చాలా బాధకు గురి చేస్తోందన్నాడు. అందరూ చాలా భావోద్వేగానికి గురవుతున్నారని చెప్పాడు. అయితే దీనిపై ఆస్ట్రేలియాకు కచ్చితంగా క్రెడిట్ ఇవ్వాల్సిందేనన్న స్టోక్స్.. గెలుపు అనేది మూడు విభాగాల్లో రాణించడంపై ఆధారపడి ఉంటుందని తెలిపాడు. ఈ మ్యాచ్‌లో ఆసీస్ తమ కంటే మెరుగైన ప్రదర్శన చేసిందని.. వారు బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ మూడింటిలోనూ ఇంగ్లాండ్ జట్టుపై పైచేయి సాధించారని చెప్పాడు. "నాలుగో ఇన్నింగ్స్‌లో మా ముందు భారీ టార్గెట్ ఉంది. అయినా మేము చివరి వరకు పోరాడాం. విల్ జాక్స్, జెమీ స్మిత్ రాణించారు. మంచి పార్టనర్‌షిప్ నెలకొల్పారు. టాస్ ఓడినప్పటికీ.. ఆస్ట్రేలియాను మొదటి ఇన్నింగ్స్‌లో ఓ మోస్తరు స్కోర్‌కే కట్టడి చేయగలిగాం. మేము భారీ స్కోర్ చేయడంలో విఫలమయ్యాం. రెండో ఇన్నింగ్స్‌లో కూడా కేవలం 60 పరుగులకే 6 వికెట్లు పడగొట్టాము. మాకు చాలా సానుకూల అంశాలు ఉన్నాయి. ముఖ్యంగా ఇంగ్లాండ్ లోయర్ ఆర్డర్ బ్యాటర్లు చూపిన పోరాటపటిమ అద్భుతం. నేను ఆశించిన పట్టుదల వారిలో కనిపించింది" అని బెన్ స్టోక్స్ చెప్పాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో 371 పరుగులు చేశారు. అలెక్స్ కేరీ (106) అద్భుత సెంచరీ చేశాడు. ఖవాజా (82) రాణించారు. జోఫ్రా ఆర్చర్ 5, విల్ జాక్స్ 2, బ్రైడన్ కార్స్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. జోష్ టంగ్ ఒక వికెట్ తీశాడు. అనంతరం తమ మొదటి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 286 పరుగులు చేసింది. బెన్ డకెట్ (29), హ్యారీ బ్రూక్ (45), బెన్ స్టోక్స్ (83), జోఫ్రా ఆర్చర్ (53) రాణించారు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్‌ను ఇంగ్లాండ్ కట్టడి చేయలేకపోయింది. దీంతో 415 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇంగ్లాండ్.. 352 పరుగులకే కుప్పకూలింది. దీంతో సిరీస్ ఆస్ట్రేలియా కైవసం చేసుకుంది.



# క్రికెటర్లు అవ్వాలనుకున్నారు..కానీ హీరోలయ్యారు!

అక్కినేని అఖిల్ కి చిన్ననాటి నుంచి క్రికెట్ అంటే ఆసక్తి. దీంతో పెద్ద క్రికెటర్ అవ్వాలనుకున్నాడు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనుకున్నాడు. దేశానికి తానో గొప్ప బ్యాట్స్ మెన్ గా ప్రూవ్ చేసుకోవాల నుకున్నాడు. ఈ విషయంలో డాడ్ నాగార్జున కూడా ఎంతో ఎంకరేజ్ చేసారు. తనయుడి క్రికెట్ ఫ్యాషన్ ని చిన్న వయసులోనే గమనించిన అకిల్ ని స్పోర్ట్స్ స్కూల్లో జాయిన్ చేసారు. ఆటలో మంచి ప్రావీణ్యం కూడా సంపాదించాడు. కానీ జాతీయ జట్టులో స్థానమంటే అంత సులభం కాదు. ఎంతో కాంపిటీషన్ ఎదుర్కోవాల్సి ఉంటుంది. అఖిల్ సమయంలో ఆటతో పాటు రాజకీయాలు కూడా క్రికెట్ లో కీలక పాత్ర పోషించేవి. అలా అఖిల్ క్రికెట్ కు దూరమయ్యాడు. అనంతరం నటనా రంగం వైపు రావడం సక్సెస్ అవ్వడం తెలిసిందే. అలాగే శ్రీకాంత్ కూడా తన పెద్ద కుమారుడు రోషన్ ని క్రికెటర్ ని చేయాలనుకున్నాడు. కానీ అతడి కల కలగానే మిగిలిపోయింది. రోషన్ కూడా కొన్నాళ్ల పాటు క్రికెట్ ఆడాడు. కానీ అంతిమంగా తండ్రి మార్గంలో సినిమానే ఎంచుకున్నాడు. కాలేజీకి వెళ్లిన తర్వాత రోషన్ కాన్సంట్రేషన్ కూడా తగ్గింది. అక్కడ నుంచి రోషన్ మనసు సినిమాలు కోరుకుంది.

దీంతో చిన్న నాటి కల క్రికెట్ ను వదిలేసి మ్యాకప్ వేసుకున్నాడు. శ్రీకాంత్ కూడా నటుడు కావడంతో? రోషన్ కి సినిమాల్లోకి రావడం ఈజీ అయింది. అలాగే విజయ్ దేవరకొండ కూడా క్రికెటర్ అవ్వాలనుకున్నాడు. ఈ మధ్యనే విషయం లీకైంది. ఓ క్రికెట్ స్టేడియం వేదికగా ఈ సీక్రెట్ రివీల్ చేసాడు. అప్పటి తన పరిస్థితుల కారణంగా బ్యాట్స్ మెన్ కాలేకపోయినా? టాలీవుడ్ లో పెద్ద స్టార్ మాత్రం అయ్యాడు. ఇలా నటుడు అవ్వడం కోసం కూడా విజయ్ ఎంతో కష్టపడ్డాడు. పరిశ్రమలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చి ప్రయత్నాలు చేసి సక్సెస్ అయ్యాడు.

సీనియర్ హీరోల్లో విక్టరీ వెంకటేష్ కూడా క్రికెటర్ అవ్వాలనుకున్నాడు. కానీ నటుడయ్యాడు. కానీ క్రికెట్ పై అభిమానంతో ఇప్పటికీ ఇండియా ఆడే ఏ మ్యాచ్ ను మిస్ అవ్వరు. ప్రపంచంలో ఎక్కడ మ్యాచులు జరిగినా ఆ దేశం వెళ్లి ఇండియాను ఎంకరేజ్ చేయడం ఆయన ప్రత్యేకత. అదే ఫ్యాషన్ తో అప్పట్లో వసంతం అనే సినిమా కూడా చేసారు. ఆ సిని మా మంచి విజయం సాధించింది. కాలక్ర మంలో సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ఏర్పడట ంతో? ఆ ఫ్యాషన్ ని ఆ రూపంలో తీర్చు కుం టున్నా రు. ప్ర



స్తుతం అఖి ల్, రోషన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ లో కొనసాగుతోన్న సంగతి తెలిసిందే.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At Shop No: 9, Bunny Xerox, Rtc Comlex, Kavali, Nellore Dist, Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2835" e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965